



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 270 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 19-1 -2026 పేజీలు-8 | వెల: రూ. 5.00



## రక్తమోడిన బీజాపూర్

- ఇద్దరు మావోయిస్టులు మృతి
- రెండ్రోజుల్లో ఆరుకు చేరిన మృతుల సంఖ్య
- ఐఎన్ఎస్ఏఎస్ రైఫిల్, రెండు 303 రైఫిల్స్ స్వాధీనం

**చర్ల**

సరిహద్దు ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అడవుల్లో మళ్లీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో మరో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్, బస్తర్ రేంజ్‌లోని ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్‌రాజ్ పట్టిలింగం తెలిపిన వివరాల ప్రకారం.. బీజాపూర్ జాతీయ ఉద్యానవన ప్రాంతంలో మావోయిస్టు జాతీయ ఉద్యానవన కమిటీకి చెందిన డీవీసీఎం దిలీప్ బెడ్జా, ఇతర సాయుధ మావోయిస్టులు బస చేశారన్న సమాచారం ఆధారంగా డీఆర్‌జీ కోబ్రా, ఎస్‌టీఎఫ్ సంయుక్త బృందం బీజాపూర్ జిల్లా వాయువ్య ప్రాంతంలోని అటవీ కొండ ప్రాంతాల్లో శోధన ఆపరేషన్ ప్రారంభించింది. ఈ నెల 17న (శనివారం) ఉదయం నుంచి ఉమ్మడి బృందం, మావోయిస్టుల మధ్య అడపాదడపా కాల్పులు కొనసాగాయి. ఈ ఆపరేషన్‌లో శనివారం మధ్యాహ్నం నాటికి ఎన్‌కౌంటర్ స్థలం నుంచి ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత, మావోయిస్టులు భద్రతా దళాల మధ్య సాయంత్రం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టులు భద్రతా దళాల మధ్య ఆదివారం సైతం ఎదురుకాల్పులు కొనసాగాయి.

-మిగతా 2 లో



# ఎన్టీఆర్-వైఎస్సార్ స్ఫూర్తితో పాలన

## చరిత్ర పునరావృతం.. 2034 వరకూ ఇందిరమ్మ రాజ్యం

- బీజేపీతో రాజ్యాంగానికి ప్రమాదం
- భవిష్యత్ కార్యాచరణతో ప్రణాళికాబద్ధంగా ముందుకు
- మీడియా పంచాయితీలోకి ప్రభుత్వాన్ని లాగొద్దు
- మంత్రులపై అభియోగాలొస్తే నన్ను వివరణ అడగండి
- సింగరేణి కోల్‌మైన్ టెండర్లలో అణాపైసా అవినీతి లేదు
- ఏప్రిల్ తర్వాత రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు
- మున్సిపల్ ఎన్నికల్లో 70శాతంపైగా సీట్లివ్వండి
- ఉమ్మడి ఖమ్మం జిల్లా మున్సిపల్ ఎన్నికల సన్నాహక సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు
- పాలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

**ఖమ్మం జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**

ఎన్టీఆర్-వైఎస్సార్ స్ఫూర్తితో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ రూ.2 కిలో బియ్యానికి కొనసాగింపుగా.. సన్నబియ్యాన్ని అమల్లోకి తెచ్చామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, వ్యవసాయానికి ఉచిత కరెంట్ ఇచ్చిన వైఎస్సార్ స్ఫూర్తితో పేదలకు 200 యూనిట్లలోపు ఉచిత కరెంట్, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని తెలిపారు. ఏప్రిల్ తర్వాత రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఈసారి పట్టణ పేదలకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. చరిత్ర పునరావృతం అవుతుందని, 2034 వరకూ ఇందిరమ్మ రాజ్యమే

-మిగతా 2 లో



## కట్టుకథలకు భయపడేది లేదు

- తెలంగాణ కోసమే రాజకీయాల్లోకి వచ్చా
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్, జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**

కట్టు కథలకు భయపడేది లేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వ్యాపార సామ్రాజ్యాలను విస్తరించడం కోసమో, అధికారం హొదాను అనుభవించడం కోసం తాను రాజకీయాల్లోకి రాలేదన్నారు. దారి దోపిడీదారులు, బందిపోట్ల నుంచి తెలంగాణ ఆస్తులను, వనరులను రక్షించి, వాటిని ప్రజలకు అందజేయడం కోసమే వచ్చానని తెలిపారు. ఓ తెలుగు దిన పత్రికలో తన వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ వార్తలు రాశారని ఆరోపించారు. నైని బొగ్గు గని టెండర్ల విషయంలో తనకు సంబంధం లేదని స్పష్టం చేశారు. టెండర్ల నిబంధనలు సింగరేణి బోర్డు ఖరారు చేస్తుందే తప్ప మంత్రికి సంబంధం ఉండదని తెలిపారు. ఆరోపణలు వచ్చిన వెంటనే టెండర్లు రద్దు చేయాలని

-మిగతా 2 లో



## ఇరాన్ లో ఘర్షణ.

- కాల్పుల్లో 16,500 మంది మృతి..
- రక్త దాతలు లేక మరణాలు

**న్యూఢిల్లీ,**

అంతర్యుద్ధంతో అట్టుడుకుతున్న ఇరాన్ లో పౌరుల ప్రాణాలు వేల సంఖ్యలో గాలిలో కలిసిపోతున్నాయి. గత మూడు వారాలుగా జరుగుతున్న ఘర్షణల్లో దాదాపు 16,500 మందికి పైగా ప్రజలు మరణించినట్లు తాజా నివేదిక తెలియజేసింది. అంతేకాదు.. 3,30,000 మందికిపైగా ఈ ఘర్షణల్లో గాయపడ్డారు. డిసెంబర్ చివరి వారంలో ఇరాన్ లో ఘర్షణలు మొదలయ్యాయి. అక్కడ ఆర్థిక పరిస్తితి దిగజారడం, నిత్యావసరాల ధరలు పెరగడం, మరోవైపు తీవ్రమైన ఆంక్షలను వ్యతిరేకిస్తూ ప్రజలు నిరసనలు మొదలెట్టారు. ఈ సందర్భంగా నిరసనకారుల్ని అణచివేసేందుకు ప్రభుత్వం తీవ్ర చర్యలకు దిగింది. కాల్పులు, శిక్షలతో వేలాదిమంది ప్రాణాలు తీసింది. ఈ విషయాన్ని శనివారం ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ కూడా ధృవీకరించాడు. ఇరాన్లో జరుగుతున్న నిరంతరం ఘర్షణల్లో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని ఖమేనీ చెప్పాడు. ఈ ఘర్షణల్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రెచ్చగొట్టాడని, అతడొక క్రిమినల్ అని ఖమేనీ అన్నాడు. ఈ ఘర్షణల్లో ఎంతమంది మరణించారనేది అధికారికంగా వెల్లడికాకపోయినా.. 16,500 నుంచి 18,000 మంది వరకు మరణించి ఉంటారని, 3,30,000 మంది నుంచి 3,60,000 మంది

-మిగతా 2 లో

## గ్రీన్ లాండ్ కోసం ట్రంప్ పంతం..

**8 యూరప్ దేశాలపై భారీగా టారిఫ్‌లు !**




## నేడు స్విట్జర్లాండ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి

- దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరు
- సీఎం అయ్యాక స్విట్జర్లాండ్‌కు వెళ్లడం ఇది మూడోసారి
- 25 నెలల తన పాలనలో 62 సార్లు ఢిల్లీకి, 7 దేశాలకు వెళ్లొచ్చిన ముఖ్యమంత్రి రేవంత్

**హైదరాబాద్, జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**

సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం స్విట్జర్లాండ్ పర్యటనకు బయలుదేరి వెళ్తున్నారు. ఈ నెల 19 నుంచి 23 వరకు అక్కడి దావోస్‌లో జరిగే సదస్సులకు సీఎం హాజరుకానున్నట్టు సీఎం కార్యాలయం వెల్లడించింది. రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టడంలో భాగంగానే సీఎం స్విట్జర్లాండ్ పర్యటనకు

-మిగతా 2 లో



# వచ్చేనెల 15 లోపే.. మున్సిపల్ ఎన్నికలు

## మున్సిపల్ ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్

**రిజర్వేషన్లకు ఆమోదం 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లలో ఎన్నికలు**

- బాసర టు భద్రాద్రి టెంపుల్ సర్క్యూట్‌పై క్యాబినెట్ సబ్‌కమిటీ
- మెట్రోరైల్ రెండోదశ భూసేకరణ కోసం రూ.2,787 కోట్లు
- 14 ప్రాంతాల్లో ప్రభుత్వ కార్యాలయ నిర్మాణాలకు భూములు కేటాయింపు
- మహాత్మాగాంధీ యూనివర్సిటీలో లా, ఫార్మసీ కళాశాలల ఏర్పాటు
- మేడారంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయాలు&వివరాలు వెల్లడించిన మంత్రులు

**హైదరాబాద్, జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**

రాష్ట్రంలోని 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లకు సాధ్యమైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. దీనికి సంబంధించి బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ప్రకారం ఖరారైన రిజర్వేషన్లకు ఆమోదం తెలిపింది. ఫిబ్రవరి 15న శివరాత్రి, 16న రంజాన్, ఆ తర్వాత విద్యార్థులకు పరీక్షలు ఉన్నందున, వెంటనే ఎన్నికలు పూర్తిచేయాలని భావించింది. మొత్తం 2,996 వార్డులు, డివిజన్లలో ఎన్నికలు నిర్వహిస్తారు.

-మిగతా 2 లో





## పాకిస్తాన్‌లో ఘోరం

- షాపింగ్‌మాల్‌లో అగ్ని ప్రమాదం..
- ముగ్గురు మృతి

**ఇస్లామాబాద్**

పాకిస్తాన్‌లో షాపింగ్‌మాల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ముగ్గురు మరణించారు. 12మంది గాయపడ్డారు. ఈ విషయాన్ని సీనియర్ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పాకిస్తాన్‌లోని దక్షిణ సింధ్ ప్రావిన్స్ రాజధాని కరాచీలోని గుల్‌ప్లాజాలో శనివారం రాత్రి ఈ ఘటన జరిగింది. మాల్‌లో దిగుమతి చేసుకున్న దుస్తులు, ప్లాస్టిక్ గృహోపకరణాలను నిల్వ చేసిన ప్రాంతంలో మంటలు చెలరేగాయి. దుస్తులు, ప్లాస్టిక్ వస్తువుల కారణంగా మంటలు వేగంగా వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ సిబ్బంది గుల్ ప్లాజాకు చేరుకుని, మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అగ్ని ప్రమాదానికి గల కారణం తెలియాల్సి వుంది. కరాచీ, దేశంలోని చాలా నిర్మాణాల్లో అగ్నిమాపక వ్యవస్థలు లేవని, వీటివల్ల తరచుగా నష్టాలు, ప్రాణనష్టం జరుగుతోందని అధికారులు ఆ ప్రకటనలో వివరించారు.




## రేవంత్‌రెడ్డి డీఎన్ఏలోనే ద్రోహ బుద్ధి

- సీఎం హింసను ప్రోత్సహిస్తున్నారు
- మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్ జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**

మోసాలు చేయడం, ద్రోహం చేయడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డీఎన్ఏలోనే ఉందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఒక ప్రకటనలో విమర్శించారు. సమైక్యవాదుల కొమ్ముకాస్తూ, స్వరాష్ట్ర కాంక్షతో పోరాడిన ఉద్యమకారుల మీద తుపాకీ ఎక్కు పెట్టిన చరిత్ర ఆయనదని ఆరోపించారు. చంద్రబాబు తరపున ఎమ్మెల్యేల ను కొనేందుకు నోట్ల బ్యాగులు మోస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయాడని తెలిపారు. సీఎం పదవి అనుభవిస్తూనే, కేంద్రంలోని బీజేపీతో చీకటి స్నేహాలు చేస్తూ సోనియా గాంధీని, రాహుల్ గాంధీని వంచిస్తున్నాడని

-మిగతా 2 లో

# రక్తమోడిన బీజాపూర్

మొదటి తరువాయి



ఈ ఆపరేషన్‌లో మరో ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. బస్తర్ ప్రాంతంలో శాంతి, భద్రత ప్రజా సంక్షేమాన్ని నిర్ధారించడానికి డీ ఆర్జి కోబ్రా, స్థానిక పోలీసు దళాలు, కేంద్ర పారామిలిటరీ దళాల సిబ్బంది అత్యంత అంకితభావం వృత్తిపరమైన నిబద్ధతతో తమ విధులను నిర్వర్తిస్తున్నారని తెలిపారు. శనివారం, ఆదివారం జరిగిన బీజాపూర్ సెర్చ్ ఆపరేషన్‌లో నలుగురు మహిళా కేడర్‌లతో సహా ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. వారి మృతదేహాలతోపాటు రెండు ఏకే-47 రైఫిల్స్, ఒక ఐఎన్ఎస్ఏఎస్ రైఫిల్, రెండు 303 రైఫిల్స్ ఒక కార్బైన్‌తో సహా ఆరు గ్రేడెడ్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటివరకూ నిర్వహించిన గుర్తింపు ప్రక్రియ ఆధారంగా, మరణించిన మావోయిస్టు కేడర్‌లను నేషనల్ పార్క్ ఏరియా కమిటీకి చెందిన డీవీ సీఎం దిలీప్ బెడ్జా, ఏ సీఎం మడ్వి కోసా, ఏసీఎం లక్కీ మడ్కం, సభ్యురాలు రాధా మెట్టాగా గుర్తించారు. మరో ఇద్దరు మావోయిస్టులను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోందని, చుట్టుపక్కల ప్రాంతంలో తీవ్ర శోధన కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు.

# ఇరాన్ లో ఘర్షణ.

మొదటి తరువాయి



వరకు గాయపడ్డారని అంతర్జాతీయ మీడియా సంస్థలు పేర్కొంటున్నాయి. వీరిలో గర్భిణులు సహా మహిళలు, పిల్లలు కూడా ఉన్నారు. వీరిలో ఎక్కువ మంది 30 ఏళ్లలోపు వారే. చాలా మంది ఆందోళనకారుల తలపై కాల్చడం వల్లే మరణిస్తున్నారు. అలాగే 700 నుంచి 1,000 మంది వరకు కంటి చూపు కోల్పోయారు. టెహ్రాన్ లోని ఒక కంటి ఆస్పత్రిలో ఇటీవలి కాలంలోనే 7,000 మందికిపైగా కంటి జబ్బులతో చికిత్స తీసుకున్నారు. ఆందోళనకారుల్ని అదుపు చేసేందుకు ప్రమాదకరమైన ఆయుధాల్ని వాడటం వల్ల ప్రజలు తీవ్రంగా గాయపడుతున్నారు. కళ్లు, మెడ, ఛాతి వంటి భాగాల్లో తీవ్ర గాయాలవుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. గాయాలపాలైన చాలా మందికిసరిపడా రక్త సరఫరా లేకపోవడం వల్ల కూడా క వందలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. రోగుల్ని కాపాడేందుకు వైద్య సిబ్బందే రక్తం దానం చేయాల్సిన పరిస్తితి ఉంది. ఇరాన్లో జరుగుతున్న ఈ మారణహోమంపై అమెరికా సహా పలు దేశాలు ఆందోళనవ్యక్తం చేస్తున్నాయి.

# కట్టుకథలకు భయపడేది లేదు

మొదటి తరువాయి

సూచించినట్టు తెలిపారు. తాను దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్? రాజశేఖర్? రెడ్డితో సన్నిహితంగా ఉండటంతోనే ఆ పత్రిక యజమాని ఆయనపై ఉన్న కోపంతో తనపై ఈ వార్త రాసినట్టుగా కనిపిస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి వార్తలతో అధికారులు, మంత్రులు, ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే ప్రయత్నాలను మానుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డితో పాటు మంత్రులమంతా రాష్ట్ర ప్రజల విస్తత ప్రయోజనాల కోసం పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. చిల్లర కథనాలతో భయపెట్టాలని ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరిం చారు. తాను రాజకీయాల్లోకి గాలికి రాలేదని 40 సంవత్సరాలుగా సభలో ,బయట ఉండి ప్రజల కోసం పోరాటాలు చేసి వచ్చానన్నారు. త్వరలో పూర్తి వివరాలు మీడియాకు వెల్లడిస్తానని భట్టి తెలిపారు.

## రేవంత్‌రెడ్డి డీఎన్‌ఏలోనే

# ద్రోహ బుద్ధి

మొదటి తరువాయి




వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగేలా బనకచర్ల లాంటి ప్రాజెక్టుల కోసం పొరుగు రాష్ట్ర ప్రయోజనాల కోసం పని చేస్తున్నాడని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ జెండా దిమ్మెలను కూల్చాలని ఒక ముఖ్యమంత్రి బహిరంగంగా పిలుపునివ్వడమంటే రాష్ట్రంలో శాంతిభద్రతలను ప్రత్యక్షంగా దెబ్బతీయడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎదుర్కోలేక భౌతిక దాడులు, ఆస్తుల విధ్వంసానికి పిలుపునివ్వడం రేవంత్ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఇలాంటి చర్యలతో తెలంగాణలో అరాచకాన్ని సృష్టించాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. బీఆర్ఎస్‌పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డిలు తప్పు పట్టారు. సీఎంపై పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఎన్టీఆర్-వైఎస్సార్ స్ఫూర్తితో పాలన

మొదటి తరువాయి

ఉంటుందని అన్నారు.
మీడియా గొడవల్లోకి ప్రభుత్వాన్ని లాగొద్దన్నారు. మంత్రులపై అభియోగాలొస్తే తనను వివరణ అడగాలని విజ్ఞప్తి చేశారు. గత ముఖ్యమంత్రిలా ఏకపాత్రాభినయం ఉండదని, మంత్రుల సమన్వయంతో తమ ప్రభుత్వం ఉమ్మడిగా ముందుకు సాగుతోందని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు ఆదివారం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఏదులాపురం మున్సిపాల్టీ పరిధిలోని మద్దులపల్లి మార్కెట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా మున్సిపల్ ఎన్నికల సన్నాహక సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.

**బీఆర్ఎస్ దిమ్మెలు కూల్చినప్పుడే ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి**

తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు నందమూరి తారకరామారావు అని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. గత ప్రభుత్వంలో రేషన్‌కార్డు రావాలంటే ఉన్న వాళ్లలో ఎవరైనా చనిపోవాల్సి ఉండేదని, కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లక్షలాది రేషన్‌కార్డులు జారీ చేశామని తెలిపారు. ప్రతి పేదవానికీ రేషన్‌కార్డు ఇస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ దిమ్మెలు కూల్చినప్పుడే ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి అని తెలిపారు. వ్యవసాయానికి ఉచిత కరెంట్ ఫైల్‌పై మొదటి సంతకం చేసిన మహనీయుడు వైఎస్



రాజశేఖరరెడ్డి అని, రూ.1300 కోట్ల రుణమాఫీ, రైతులపై కేసులను ఎత్తివేశారని తెలిపారు.
వారి స్ఫూర్తితో రాష్ట్రంలోని 52 లక్షల మంది పేదల ఇండ్లకు 200 యూనిట్లలోపు ఉచిత కరెంట్ అందిస్తున్నామని తెలిపారు. 2004 నుంచి 2014 వరకు 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించామన్నారు. గత ప్రభుత్వ పదేండ్లకాలంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు ఒక్కరికైనా వచ్చిందా అని ప్రశ్నించారు. గృహ నిర్మాణ శాఖను పునరుద్ధరించి ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. ఎన్టీఆర్-వైఎస్ఆర్‌ను ఆదర్శంగా తీసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.

**రెండేండ్లుగా అవినీతి లేని పాలన**

రెండేండ్లుగా అవినీతి లేని పాలన సాగిస్తున్నామని సీఎం చెప్పారు. భూకబ్జాకోరులు, తెలంగాణను దోచుకునేటోళ్లకు రాక్షస కులగురువు శుక్రాచార్యులుగా కేసీఆర్ ఉన్నారని విమర్శించారు. ఎర్రవెల్లి ఫామ్‌హౌస్ నుంచి పన్నాగాలు పన్నుతున్నారని తెలిపారు. మారీచుడు-సుభాహుడిలా ఆనాడు మాయలేడి తరహాలో నేడు సోషల్‌మీడియా రూపంలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణి బొగ్గు కుంభకోణంపై కొన్ని పత్రికలు వార్తలు రాస్తున్నాయని, ఈ ప్రభుత్వంలో అవకతవకలకు తావే లేదని అన్నారు. అనవసరమైన ప్రచారాన్ని కల్పించి రాక్షసులు బలపడటానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో.. సహకరిస్తున్నారని మీడియాను ఉద్దేశించి అన్నారు.
'మీడియా యజమానులు కొట్లాడుకుంటే కొట్లాడుకోండి కానీ మంత్రులను బదనాం చేసే' కార్యక్రమాన్ని తీసుకోవద్దని చెప్పారు. మంత్రులపై ఎలాంటి ఆరోపణలు వచ్చినా రాసేముందు తన వివరణ అడగాల్సిందిగా కోరారు. మంత్రివర్గంపై, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలపై ఏ వార్త వచ్చినా అది తన గౌరవానికి, నాయకత్వ పటిమకు భంగం కలిగిస్తుందన్నారు. మంత్రులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నానని చెప్పారు. రెండేండ్లలో ఏ అవినీతికి అవకాశం ఇవ్వలేదన్నారు. సింగరేణి కోల్‌మైన్ టెండర్లలో అణాపైసా అవినీతికి ఆస్కారం లేదని స్పష్టం చేశారు.

# నేడు స్విట్జర్లాండ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి తరువాయి

వెళ్తున్నారని పేర్కొన్నది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత దావోస్ వెళ్లడం ఇది మూడోసారి. దావోస్ నుంచి ఆయన నేరుగా అమెరికాకు వెళ్తారని తెలుస్తున్నది. దీనిపై సీఎం కార్యాలయం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల కాలేదు. కానీ, స్విట్జర్లాండ్ నుంచి ఈనెల 23న అమెరికా వెళ్తారని, అక్కడ ఓ యూనివర్సిటీలో జరిగే నాయకత్వ శిక్షణ కార్యక్రమానికి హాజరై ఫిబ్రవరి 3న తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారని సమాచారం.

**పర్యటనలకే ప్రాధాన్యం**

రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక 3సార్లు స్విట్జర్లాండ్ వెళ్లినట్టవుతుంది. తొలి ఏడాది దావోస్ వెళ్లిన



సందర్భంగా స్విట్జర్లాండ్ కాదు.. ఇంగ్లాండ్, దుబాయ్ చుట్టేసివచ్చారు. 2024లో ఆగస్టు 3 నుంచి 12వ తేదీ వరకు అమెరికా పర్యటనకు వెళ్లారు. అక్కడి నుంచి నేరుగా దక్షిణ కొరియా పర్యటనకు వెళ్లారు. 2025 జనవరి 20 నుంచి 5రోజులు దావోస్ పేరుతో మరో యాత్రకు, 2025 ఏప్రిల్ 16 నుంచి మూడురోజులు జపాన్ పర్యటనకు వెళ్లొచ్చారు. సీఎం అయిన 25 నెలల్లో ఏడు దేశాలను చుట్టొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి సర్టిఫికెట్ కోర్సు చేయనున్నారు. 'లీడర్‌షిప్ 21 సెంచరీ' అనే కోర్సుకు హాజరుకాబోతున్నారు. 25 నెలల పాలనలో రేవంత్‌రెడ్డి రెండోసారి అమెరికాకు వెళ్లొచ్చిన రికార్డు నెలకొల్పుతారు. 25 నెలల్లో 62 సార్లు ఢిల్లీకి, 7 దేశాల పర్యటనలు చేశారు.

# వచ్చేనెల 15 లోపే..మున్సిపల్ ఎన్నికలు

మొదటి తరువాయి

రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా హైదరాబాద్‌కు వెలుపల మేడారంలోని సమ్మక్క-సారలమ్మల సన్నిధిలో ఆదివారం రాత్రి రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆ వివరాలను మంత్రులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దనసరి అనసూయ సీతక్క విలేకరులకు వెల్లడించారు. రాష్ట్ర 27వ మంత్రివర్గ సమావేశం సమ్మక్క, సారలమ్మ నివాసమైన పుణ్యక్షేత్రంగా భావించే మేడారంలో జరగడం చాలా సంతోషంగా ఉందని మంత్రులు చెప్పారు. రాష్ట్రంలోని 14 ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల కార్యాలయాల నిర్మాణాలకు ప్రభుత్వ భూముల కేటాయింపునకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2027 జులై 27 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాలు ఉన్నాయనీ, ఆ నదీ పరీవాహక ప్రాంతంలోని పురాతన దేవాలయాలన్నింటినీ కలిపి బాసర టు భద్రాద్రి వరకు టెంపుల్ సర్క్యూట్‌గా ఏర్పాటు చేసి, ఎకో టూరిజం, పురాతన ఆలయాల అభివృద్ధిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేకంగా కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దేవాదాయ, రెవెన్యూ, అటవీ,పర్యాటక, పురాతత్వశాఖల సంయుక్తాధ్వర్యంలో ఈ కమిటీ ఇచ్చే నివేదిక, ప్రణాళికలపై మార్చి 31 లోపు నిర్ణయాలు తీసుకుంటారు. హైదరాబాద్ మెట్రోరైల్ ఫేజ్-1లో ఎల్ అండ్ టీ నుంచి సంస్థను టేకోవర్ చేసే అంశంపై చర్చించారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించారు. మెట్రోరైల్ ఫేజ్-2(ఏ) లోని నాలుగు కారిడార్లు, ఫేజ్-2(బీ)లోని మూడు కారిడార్ల నిర్మాణం కోసం భూ సేకరణ ప్రతిపాదనల అమలుకు రూ.2,787 కోట్ల నిధుల కేటాయింపునకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పనుల్ని యుద్ధప్రాతిపదికన చేపట్టాలని నిర్ణయించారు. నల్గొండ జిల్లా మహాత్మాగాంధీ యూనివర్సిటీలో లా, ఫార్మసీ కళాశాలల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. లా కళాశాలలో 24 పోస్టులు, ఫార్మసీ కళాశాలలో 28 పోస్టుల భర్తీకి అనుమతి లభించింది. ఇవన్నీ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులని మంత్రులు తెలిపారు. హైదరాబాద్‌లోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో రిజిస్ట్రార్ పోస్టుకు ఆమోదం లభించింది. అలాగే హైదరాబాద్‌లోని ఐ ట్రిబుల్ సీ నుంచి శిల్పా లేఅవుట్ వరకు 9 కి.మీ., రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీనివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు శాశ్వతంగా పరిష్కారమవుతాయని ఈ సందర్భంగా మంత్రులు చెప్పారు. ములుగు జిల్లాలో పొట్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం రూ.143 కోట్ల మంజూరుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రామప్ప చెరువు నుంచి నీటిని లిఫ్ట్ చేసి, ములుగు జిల్లాలోని ఐదు గ్రామాలు, 30 చెరువులు, కుంటలను నింపుతారు. దీనివల్ల 7,500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు లభిస్తుంది. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమ్మక్క, సారలమ్మ పునరుద్ధరణ దేవాలయాన్ని ప్రారంభిస్తారని మంత్రులు తెలిపారు. ఇక్కడి రాతినిర్మాణాలు మరో వెయ్యేండ్ల వరకు చెక్కుచెదరకుండా కట్టారని ప్రశంసించారు. అలాగే దేవాలయ ప్రాంతాన్ని మంరింత అభివృద్ధి చేసేందుకు మరో 21 ఎకరాల భూ సేకరణ కూడా చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది.

# గ్రీన్ లాండ్ కోసం ట్రంప్ పంతం..

## 8 యూరప్ దేశాలపై భారీగా టారిఫ్‌లు !



**న్యూఢిల్లీ,**
గ్రీన్ లాండ్,ను ఎలాగైనా సొంతం చేసుకోవాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పట్టుబట్టారు. ఈ విషయంలో తమను సమర్థించని దేశాలపై ట్రంప్ కక్ష సాధింపు చర్యలకు దిగారు. గ్రీన్?లాండ్?పై అమెరికా నియంత్రణకు వ్యతిరేకిస్తున్న 8 దేశాలపై భారీగా సుంకాలు విధించనున్నట్లు తెలిపారు. డెన్మార్క్, బ్రిటన్, ఫ్రాన్స్?, నార్వే, స్వీడన్, జర్మనీ, నెదర్లాండ్స్, ఫిన్లాండ్ దేశాల ఉత్పత్తులపై 10 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ఇవి అమలులోకి వస్తాయని వెల్లడించారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్ మీడియా ఖాతా ద్వారా హెచ్చరించారు.గ్రీన్?లాండ్ కొనుగోలు వ్యవహారంలో సహకరించకపోయినా.. జూన్ 1వ తేదీ నాటికి కొనుగోలు ఒప్పందం పూర్తి కాకపోయినా ఈ 8 దేశాలపై టారిఫ్?ను 25 శాతానికి పెంచుతామని ట్రంప్ హెచ్చరించారు. డెన్మార్క్ రాజ్యంలో భాగంగా పాక్షిక స్వయం ప్రతిపత్తి కలిగి ఉన్న గ్రీన్?లాండ్ తమ సొంతం కావడం తప్ప, మరేమీ తమకు సమ్మతం కాదని ట్రంప్ చెబుతూనే ఉన్నారు. దేశ భద్రత కోసం గ్రీన్?లాండ్ తమకు కావాలని స్పష్టం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తమతో ఏకీభవించని దేశాలపై ట్రంప్ సుంకాల పేరుతో వార్నింగ్ ఇస్తున్నారు. ట్రంప్ ఏకపక్ష నిర్ణయంపై యూరప్ దేశాల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్నది. మిత్ర దేశాలపై టారిఫ్?లు విధించడం తప్పు అని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ అన్నారు. ఈ బెదిరింపులు ఆమోదయోగ్యం కావని.. యూరప్ దేశాలన్నీ ఐక్యంగా దీనికి స్పందిస్తాయని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ స్పష్టం చేశారు.

# ఉద్యోగ జీవితానికి విరామం అవసరం


**నేటి** కార్పొరేట్ యుగంలో ఉద్యోగ జీవితం యంత్రాల మాదిరిగా మారిపోయింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు డెడ్‌లైన్లు, టార్గెట్లు, మీటింగ్లతో సతమతమయ్యే ఉద్యోగికి పండుగలు ఒక ఊపిరి పీల్చుకునే విరామం. అలాంటి పండుగల్లో ముందువరుసలో నిలిచేది సంక్రాంతి. ఉద్యోగుల మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న పోటీ, భద్రతపై అనిశ్చితి, పని--వ్యక్తిగత జీవితం మధ్య అసమతుల్యత వంటి సమస్యల మధ్య సెలవులు విలాసం కాదు; అవసరమైన మానసిక విరామం. సంక్రాంతి పండుగ సంప్రదాయం, ఖగోళం, వ్యవసాయానికి ప్రతీక. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే రోజున జరుపుకునే ఈ పండుగ భోగి, సంక్రాంతి, కనుమగా మూడు రోజుల పాటు జరుగుతుంది. పల్లెల్లో భోగి మంటలు, రంగవల్లులు, అరిసెలు, పశువుల పూజ, గాలిపటాలు ఎగరేయడం వంటి సంప్రదాయాలు ఉద్యోగి మూలాలను గుర్తు చేస్తాయి. పట్టణాల్లో పనిచేసే వారు పండుగ వేళ పల్లెలకు చేరి కుటుంబ బంధాలను మరింత బలపరుస్తారు. సెలవు సాకుగా కాకుండా ఉద్యోగి హక్కుగా సెలవులు ప్రకటించడం వెనుక సంక్షేమమే లక్ష్యం. విశ్రాంతి పొందిన ఉద్యోగి మరింత సమర్థవంతంగా పనిచేస్తాడన్న సత్యాన్ని సంస్థలు గుర్తిస్తున్నాయి. పండుగ అనంతరం



ఉద్యోగుల్లో ఉత్సాహం పెరిగి ఉత్పాదకత పెరుగుతుందన్నది అనుభవసారమైన నిజం. అయితే సెలవులు బాధ్యతతో తీసుకోవాలి. ముందస్తు ప్రణాళిక, సహోద్యోగులతో సమన్వయం, పనుల అప్పగింత ఉంటే సంస్థకు నష్టం లేకుండా ఉద్యోగి పండుగ ఆనందాన్ని అనుభవించగలడు.

**ముగింపు:** సెలవులు ఒక సాకు కాదు--- సమతుల్య జీవనానికి అవసరమైన విరామం. పని ఒత్తిడిలో నలిగిపోతున్న ఉద్యోగిని మళ్లీ మనిషిగా నిలబెట్టే శక్తి పండుగల్లో ఉంది.

**సూర్యాపేట | జి. నాగు**
**జాతీయ సామాజిక వేత, సీనియర్ జర్నలిస్ట్**




# ఘనంగా హజ్రత్ సయ్యద్ నిరంజన్ షావలి గంధోత్సవం



**అమ్రాబాద్ ,జనవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అమ్రాబాద్ మండల కేంద్రంలో 121వ హజ్రత్ సయ్యద్ నిరంజన్ షావలి గంధోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ సతీమణి, సిబిఎం ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ పాల్గొని ప్రత్యేక మొక్కులు సమర్పించారు. ఆమె మాట్లాడుతూ గంధోత్సవం కుల, మతాలకు అతీతంగా నిర్వహించడం సంతోషకరమని, మైనార్టీ సోదరులు, వివిధ వర్గాల ప్రజలు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలో పాల్గొని మొక్కులు చెల్లించడం సమాజంలో ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పండుగ వాతావరణం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. అలాగే శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన ఉత్సవాలు, రంగాపూర్ హజ్రత్ సయ్యద్ నిరంజన్ షావలి జాతరను ప్రజలు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. గంధోత్సవ కమిటీకి ధన్యవాదాలు తెలుపుతూ, ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం తనకు ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గంధం కమిటీ సభ్యులు, మైనార్టీ నాయకులు, మహిళలు, ప్రజాప్రతినిధులు, భక్తులు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జంగిల్ సఫారీపై పర్యాటకురాలి అసహనం

**అమ్రాబాద్ ,జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: అమ్రాబాద్ పులుల రక్షిత అభయారణ్యంలో జంగిల్ సఫారీకి వెళ్లిన ఓ మహిళ కనీస సౌకర్యాలు లేకపోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ఆమె మూడు వేల రూపాయల టికెట్‌తో పాటు గైడ్‌కి మరో రెండు వందలు చెల్లించి సఫారీకి వెళ్లినప్పటికీ




తాగడానికి శుద్ధి చేసిన నీరు అందుబాటులో లేకపోవడం, మార్గమధ్యంలో జంతువుల కోసం ఏర్పాటు చేసిన సాసర్లలో నీరు ఎండిపోయి ఉండడం, ఫరాహాబాద్ వద్ద ఉన్న టాయిలెట్లు పనిచేయకపోవడం వంటి సమస్యలను ప్రస్తావించారు. ప్రతిరోజూ పర్యాటకుల నుంచి లక్షల్లో వసూలు చేస్తున్న అటవీశాఖ కనీస వసతులు కల్పించకపోవడం దుర్మార్గమని ఆమె మండిపడ్డారు. సఫారీకి భద్రతా ఏర్పాట్లు లేకపోవడం, జంతువులతో ఎదురుపడే ప్రమాదం ఉన్నా ఎలాంటి రక్షణ చర్యలు లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. వ్యూ పాయింట్ వద్ద శిథిలమైన రైలింగ్ ఎప్పుడైనా కూలిపోవచ్చని, అది ప్రమాదకర పరిస్థితిని సృష్టిస్తోందని ఆమె పేర్కొన్నారు. అమ్రాబాద్ టైగర్ ఫారెస్ట్‌ను నల్లమల్ల పేరుతో ప్రచారం చేస్తూ అటవీశాఖ ప్రజలను నిలువుదోపిడీ చేస్తోందని ఆరోపించారు. జంగిల్ సఫారీ అనుభవాన్ని వివరించిన ఆమె, ఎలాంటి సౌకర్యాలు లేని ఈ సఫారీకి రావద్దని హెచ్చరించారు. ఆమె అసహనాన్ని వ్యక్తం చేసిన వీడియో సోషల్ మీడియాలో విస్తృతంగా పంచబడుతోంది.

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అభివృద్ధిలో
# ఓబీసీ ఉద్యోగుల పాత్ర అమోఘం






**కరీంనగర్, జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
: సంఘటిత శక్తి ద్వారానే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. శంకర్ పేర్కొన్నారు. ఆదివారం కరీంనగర్ భగత్‌నగర్‌లోని వారాహి బ్యాంకెట్ హాల్‌లో కరీంనగర్, జగిత్యాల రీజియన్ల ఓబీసీ ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అత్యధిక శాఖలతో రాష్ట్రంలో రెండవ అతిపెద్ద బ్యాంకుగా అవతరించిందని, గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలు అందించడంలో ముందువరుసలో నిలుస్తోందని తెలిపారు. బ్యాంకు సాధిస్తున్న విజయాలలో ఓబీసీ ఉద్యోగుల పాత్ర అమోఘమని అన్నారు. సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు పి. దేవేందర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కొండపల్కల వేణుమాధవ్, బండారి శ్రీనివాస్, ఉప ప్రధాన కార్యదర్శులు వై. నవీన్ కుమార్, బాదినేని సుధాకర్, వ్యవహారాల కార్యదర్శి డి. శ్రీనివాస్, ప్రాంతీయ కార్యదర్శులు ఆలేటి రమేష్, వానరాస వెంకటేష్, కోశాధికారి రాజేష్ ఖన్నా, కార్యవర్గ సభ్యుడు కిరణ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్, జగిత్యాల పరిధిలోని బ్యాంకు శాఖలలో పనిచేస్తున్న ఓబీసీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉద్యోగుల బదిలీలు, పదోన్నతులు, రోజువారీ పనుల్లో ఎదురవుతున్న ఇబ్బందులు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, బ్యాంకు యాజమాన్యంతో జరపాల్సిన సంప్రదింపులపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ కేంద్ర కమిటీ నాయకులు రావుల సంతోష్ కుమార్, రవికుమార్, పి. దేవేందర్, కే. కోటయ్య, బి. సుధాకర్, డి. శ్రీనివాస్, తాళ్ల కృష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు. ఓబీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంఘం వారధిలా పనిచేస్తుందని, ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని వక్తలు స్పష్టం చేశారు.



ఆంధ్రప్రదేశ్ మంత్రి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నారా లోకేష్ ను హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర టీడీపీ సీనియర్ నాయకులు కండె సత్యం.

# మున్నూరు కాపు క్యాలెండర్ ఆవిష్కరణ


**చైతన్యపురి,,జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎల్బీనగర్ నియోజకవర్గం దిల్ సుఖ్ నగర్ మున్నూరు కాపు సంఘ సభ్యుల ఆధ్వర్యంలో కాపు కుటుంబసభ్యులతో కలిసి చైతన్యపురిలోని విశ్వ ప్రేమ్ కుమార్




అదాలత్ కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘ ముఖ్య సలహాదారులు పుటం పురుషోత్తం రావు, కోట్ల శ్రీనివాస్, పులిపాటి త్రివేది, ఎక్కా రమేష్ కార్య నిర్వాహక అధ్యక్షులు తోట రాజు, అధ్యక్షులు అనంతుల నవీన్ కుమార్, చక్రం నాగరాజు, బాకారం సత్యనారాయణ, ఆరే క్రాంతి కుమార్, కోట్ల వేణు గోపాల్, పుటం విజయ్ కుమార్ ధరణికోట శ్రీధర్ తదితర కాపు సోదరులు పాల్గొన్నారు.


# మధుసూదన్ రెడ్డికి అరుదైన గౌరవం

**హైదరాబాద్ ,జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సామాజిక సేవ రంగంలో విశేష కృషి చేస్తున్న హైదరాబాద్‌కు చెందిన ఓ. మధుసూదన్ రెడ్డికి మధర్ థెరిస్సా సేవా రత్న జాతీయ పురస్కారం ప్రకటించింది. వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ ఈ నిర్ణయం తీసుకుంది. సమాజహితం కోసం ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఈ



పురస్కారం అందజేయడం గర్వకారణమని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. మధుసూదన్ రెడ్డి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఆయన కృషి మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డికి పలువురు అభినందనలు తెలియజేశారు.

## వైభవంగా ప్రారంభమైన నగునూరులో శైశిర నవరాత్రోత్సవాలు





**కరీంనగర్ రూరల్ ,జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మాఘమాసం సందర్భంగా నగునూరులోని శ్రీ దుర్గాభవానీ ఆలయంలో ఆదివారం నుండి శైశిర నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారికి ఫలపంచామృతాభిషేకం, మహా హారతి, ద్వజారోహణ కార్యక్రమాలు ఆలయ ప్రధానార్చకుడు పవనకృష్ణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవరాత్రులలో భాగంగా 22న డుండీ చతుర్ధి సందర్భంగా ఉదయం 11 గంటలకు లక్ష్మి గణపతి స్వామివారికి విశేష అభిషేకం, అలంకరణ, హారతులు జరుగుతాయని తెలిపారు. 23న వసంత పంచమి సందర్భంగా అమ్మవారికి సరస్వతి అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. 25న రథసప్తమి సందర్భంగా విశేష పూజలు, 27న చండీహెూమం, మహా పూర్ణాహుతి, విశేష హారతి జరుగుతాయని వివరించారు.భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మన్, మాజీ కార్పొరేటర్ వంగల శ్రీదేవి పవన్‌కుమార్‌తో పాటు భక్తులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్ధులకు అరైవ్ అలైవ్ అవగాహన సదస్సు



**కరీంనగర్ ,జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ప్రత్యేక పోటీలు ఘనంగా జరిగాయి.ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కరీం ఉల్లాఖాన్ మాట్లాడుతూ, చిన్నతనం నుండే రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులకు వ్యాసరచన, రంగోలి (ముగ్గుల) పోటీలు నిర్వహించామని తెలిపారు. వ్యాసరచనలో రోడ్డు భద్రత అంశాలు, రంగోలి పోటీల్లో ట్రాఫిక్ సిగ్నల్స్, నిబంధనలను ప్రతిబింబించేలా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో విజేతలను ఎంపిక చేసి, వారికి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను పాటించడమే కాకుండా, తమ తల్లిదండ్రులకు, ఇరుగుపొరుగు వారికి కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు. అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించడమే పోలీసుల లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ విభాగం సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రేకుర్తి--విద్యానగర్ భూభాదితుల అత్యవసర సమావేశం



**కరీంనగర్ ,జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శాతవాహణ యూనివర్సిటీ చౌరస్తా వద్ద రేకుర్తి, శ్రీరామ్ నగర్ కాలనీ, కొత్త యాస్వాడ, ఆదిత్యానగర్, సాలేనగర్, విద్యానగర్ ప్రాంతాల భూభాదితులు సమావేశం నిర్వహించారు.ప్రభుత్వం ఈ ప్రాంతాల కొంత భాగం పట్టా భూములను నిషేధిత జాబితా (22/ఏ)లో చేర్చినందుకు నిరసనగా ఎనభై మంది భూభాదితులు కలిసి ఈ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఐక్యవేదిక కన్వీనర్ పాశం మోహన్ రెడ్డి, సభ్యులు రాజుగోపాల్ రెడ్డి, వూట్కూరి శ్రీనివాస్ రెడ్డి, పచ్చునూరి నరేందర్, చింతల రవీందర్, గడప శ్రీనివాస్, ఆకుల కృష్ణ, రవి, డాక్టర్ రహీం తదితరులు పాల్గొన్నారు.భూభాదితులు ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ



**కరీంనగర్, జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జనవరి 20 మంగళవారం ఉదయం 10:30 గంటలకు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ప్రారంభం కానుంది. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టబడుతోంది.కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుగనున్న ఈ కార్యక్రమాన్ని వైద్యుల అంజన్ కుమార్ ప్రారంభించనున్నారు. రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా చైర్మన్ మడుపు మోహన్ నగరంలోని 66 డివిజన్లకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న ఆశావహుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తారు. అర్హత గల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తమ డివిజన్‌కు సంబంధించిన దరఖాస్తులను సమర్పించుకోవాలని కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేసింది. ఇక కరీంనగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కృపా సాగర్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ కో ఇన్చార్జ్ రోషిని జస్వాల్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చక్కిటి శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులను నియమించారు. సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం, అలాగే జాతీయ ఉపాధి హామీ చట్టంలో మహాత్మా గాంధీ పేరును మార్చే ప్రయత్నం చేస్తున్న బీజేపీ మోడల్ ప్రభుత్వ కుట్రను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఇన్చార్జి కొమ్ము జోహార్, రాష్ట్ర కార్యదర్శి శ్యాంసుందర్, జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమృద్ధిగా అవయవ దాత పసుల జీవన్ సంస్మరణ సభ



**కరీంనగర్ ,జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కిసాన్ నగర్‌కు చెందిన యువకుడు, శరీరదాత పసుల జీవన్ (47) గుండెపోటుతో మరణించగా, ఆయన కుటుంబ సభ్యులు సమాజహితం కోసం పార్థివ దేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనకు దానం చేశారు. స్థానిక కార్పొరేటర్ ఎడ్ల సరిత అశోక్, సమీప బంధువు బూర్ల వెంకటేశ్వర్లు (సహాయ ఆచార్యులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కరీంనగర్) అవయవ--శరీర దానాలపై అవగాహన కల్పించగా, కుటుంబ సభ్యులు అంగీకరించారు. అనంతరం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జీవన్ శరీరాన్ని కరీంనగర్ చల్మెడ వైద్య కళాశాలకు అప్పగించారు.ఈ సందర్భంగా కిసాన్ నగర్‌లోని వారి నివాసంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. బంధుమిత్రులకు నేత్ర--అవయవ--శరీర దానాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సయ్య చేతుల మీదుగా జ్ఞాపికను పసుల జీవన్ తల్లిదండ్రులకు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. కుమారుడి హఠాన్మరణం వల్ల తీవ్రమైన బాధలో ఉన్నప్పటికీ, సమాజహితం కోసం పార్థివ దేహాన్ని దానం చేసిన తల్లిదండ్రులు లక్ష్మీ, నాగయ్య, కుటుంబ సభ్యులు కవిత, శ్రీధర్, సంజీవ్ మానవతా మూర్తులుగా ప్రశంసలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ బూర్ల వెంకటేశ్వర్లు, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, జిల్లా గౌరవ అధ్యక్షుడు తాడూరి కరుణాకర్, ముఖ్యులు రామకృష్ణారెడ్డి, రమేష్, వాసు, ప్రతినిధులు కనకయ్య, క్యాతం మల్లేశం, క్యాతం వెంకటేశ్వర్లు, బూర్ల సంతోషి వెంకటేశ్వర్లు, ప్రభాకర్, కిషన్ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.
సమాజహితం కోసం అవయవ--శరీర దానం చేసిన పసుల జీవన్ కుటుంబం అందరికీ ఆదర్శంగా నిలిచింది.

# ఘనంగా సమ్మక్క--సారక్క జాతర పోస్టర్ ఆవిష్కరణ



**కేశవపట్నం, జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఈనెల 28వ తేదీ నుంచి ప్రారంభమయ్యే సమ్మక్క--సారక్క జాతర పోస్టర్‌ను ఎల్ఎండీ ప్రజాభవన్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు.
ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగే జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని, అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి వనదేవతల అనుగ్రహం పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాతర చైర్మన్ గుర్రం స్వామి గౌడ్, ఆలయ కార్యనిర్వాహక అధికారి మారుతీరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, ధర్మకర్తలు గొడిశాల శ్రీనివాస్, గుర్రం బుచ్చయ్య గౌడ్, గుర్రం శ్రీనివాస్, జనగాం శ్రీనివాస్, బొజ్జ కోటి, మేకల కోటి, షారుక్ తదితరులు పాల్గొన్నారు. మైలారం గ్రామంలోని స్వయంభూ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆదివారం కళ్యాణోత్సవం కమనీయంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.
ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, నాయకులు దుడ్డు మల్లేశం, రాజు, పరుషరాములు, ఓదెలు, విలాసాగర్ కోటి, తిరుపతి, వడ్లాల నరసయ్య, యాస్వాడ తిరుపతి, అనంతరెడ్డి, మార్గం మల్లేశం, చంద్రయ్య, డాక్టర్ ఆంజనేయులు, రాజేశ్వరి, పురంశెట్టి బాలయ్య, గవ్వ వీరయ్య, ఉదయ్ రెడ్డి, కొమరయ్యతో పాటు పలువురు సర్పంచులు పాల్గొన్నారు.గన్నేరువరం మండల సర్పంచుల ఫోరం చైర్మన్‌గా యాస్వాడ గ్రామ సర్పంచ్ కటుకం తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఎల్ఎండీ కాలనీలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు.
ఈ సమావేశంలో చొక్కారావుపల్లె సర్పంచ్ ఏ. గోపాల్ రెడ్డి, కాసీంపేట సర్పంచ్ కర్నే చంద్రయ్య, హన్మాజీపల్లి సర్పంచ్ నందికొండ అంజిరెడ్డి, గోపాల్పూర్ సర్పంచ్ ఆకుల కవిత--సంతోష్, చీమలకుంటపల్లి సర్పంచ్ జంగిటి ప్రకాష్, గుండ్లపల్లి సర్పంచ్ కాల్వ పద్మ--కొమురయ్య, గుండ్లపల్లి క్రాస్ రోడ్డు సర్పంచ్ చింతల అనితా ఉమారాణి, సాంబయ్యపల్లి సర్పంచ్ గడ్డం రమ్య--ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. గన్నేరువరం మండల సర్పంచుల ఫోరం చైర్మన్‌గా ఎన్నికైన కటుకం తిరుపతిని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ అలువాల కోటి, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్

**వరంగల్, జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నర్సంపేట సిటిజన్స్ క్లబ్‌లో ఆదివారం జరిగిన వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ వాకర్స్ ఇంటర్నేషనల్ 303 గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పి. రవిరాజు హాజరై, శ్రీనివాస్ గౌడ్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఆయన మాట్లాడుతూ వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో కమిటీలు ఏర్పాటు చేసి, వివిధ సామాజిక--సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వాకర్స్ మధ్య ఐక్యతను పెంపొందించి స్నేహపూర్వక సంబంధాలను బలపరుస్తున్నామని తెలిపారు. కొత్తగా గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ గౌడ్‌కు




అభినందనలు తెలిపారు. డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 2018 నుండి వాకర్స్ అసోసియేషన్‌లో సభ్యత్వం పొంది, అభివృద్ధి కోసం కృషి చేస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన తనను గవర్నర్‌గా నియమించినందుకు ప్రెసిడెంట్ పి. రవిరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎలక్ట్ రవికృష్ణారావు, చీఫ్ కోఆర్డినేటర్ తడక కుమారస్వామి గౌడ్, ఎంజీఎఫ్ గోల్డ్ డోనర్ మురళీకృష్ణ, ఎంజీఎఫ్ రీజినల్ కౌన్సిలర్ ఎల్లగౌడ్, చీఫ్ కోఆర్డినేటర్ గోపాల్ రెడ్డి, సెక్రటరీ కోనేటి రవిరాజ్, ట్రెజరర్ మునికృష్ణ యాదవ్, గవర్నర్ ఎలెక్ట్ కస్తూరి రాజు, మాంటిసోరి హై స్కూల్ నర్సంపేట చైర్మన్ ఎర్ర జగన్ మోహన్ రెడ్డి, అలాగే వివిధ జిల్లాల నుండి విచ్చేసిన అసోసియేషన్ బాధ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

# కరీంనగర్ అభివృద్ధిపై బీజేపీ నేత సునీల్ రావు విమర్శలు

**కరీంనగర్ , జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కరీంనగర్ నగరంలో గత ఆరు సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ నేతలకు కనబడటం లేదని బీజేపీ నాయకులు, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మండిపడ్డారు. ఆదివారం పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, నగరంలో ప్రతి రోజు ప్రజలు ఉపయోగిస్తున్న రోడ్లు, వెలుగులు నింపుతున్న వీధి దీపాలు, ప్రజల వినోదం కోసం తీర్చిదిద్దిన పార్కులు, ఆరోగ్య రక్షణ కోసం ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాకులు, ఓపెన్ జిమ్‌లు, నగర సుందరీకరణలో భాగంగా అభివృద్ధి చేసిన హైలాండ్ జంక్షన్లు, ట్రాఫిక్ సిగ్నల్స్, నిఘా నేత్రాలు, 24/7 నీటి సరఫరా, కమాండ్ కంట్రోల్ సిస్టమ్, సీసీ కెమెరాలు, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్, వైకుంఠ దామాలు ఇవన్నీ కాంగ్రెస్ నేతలకు కనిపించడం లేదని విమర్శించారు. బీజేపీ నాయకుడు బండి సంజయ్ కుమార్



నాయకత్వంలో గత ఆరు సంవత్సరాల్లో కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి కోసం దాదాపు 1000 కోట్ల నిధులు, అదనంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి మరియు ఇతర పనులకు 200 కోట్ల నిధులు తెచ్చారని తెలిపారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినా కాంగ్రెస్ పార్టీ నేతలు ఒక్క రూపాయి కూడా నగర అభివృద్ధి కోసం తెచ్చుకోలేదని, ఇది వారి చేతగాని తనానికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి బీజేపీపై, బండి సంజయ్‌పై అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు ఏ అభివృద్ధి చూపించి ఓట్లు అడుగుతారో చెప్పాలని కాంగ్రెస్ నేతలను సవాలు చేశారు. కరీంనగర్ ప్రజలు బండి సంజయ్ నాయకత్వంలో బీజేపీకి మద్దతు ఇస్తారని, మేయర్ పీఠాన్ని అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నారని సునీల్ రావు పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసం అవాస్తవాలు, అబద్ధాలు ప్రచారం చేస్తే ప్రజలు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం



**ఆమనగల్లు, జనవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**




తెలుగు రాష్ట్రాలకు నందమూరి తారకరామారావు అందించిన సేవలు చిరస్మరణీయమని టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి అండేకార్ యాదిలాల్ అన్నారు. తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన ఎన్టీఆర్ మహానీయుడని ఆయన కొనియాడారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో యాదిలాల్ పాల్గొని రక్తదానం చేశారు. ప్రతి ఏటా రక్తదానం చేస్తున్న యాదిలాల్‌ను ఈ సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్క నరసింహులు అభినందించి ప్రశంస పత్రం అందజేశారు. పార్టీ తరఫున చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసిస్తూ, సామాజిక సేవలో ముందుండాలని భువనేశ్వరి సూచించారు. యాదిలాల్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని కల్పించిన ఘనత దివంగత ఎన్టీఆర్‌కే దక్కిందని, భారత రాజకీయాలకు భాష్యం చెప్పిన మహానీయుడని పేర్కొన్నారు. టిడిపికి త్వరలోనే పూర్వ వైభవం వస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా, రాష్ట్ర నాయకులు అర్థం నర్సింహ, కండె సత్యనారాయణ, గాజుల పద్మనాభం, శ్రీనాథ్, పంచాక్షరి, సి.హ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీ రామారావు వర్ధంతి వేడుకలు




**ఆమనగల్లు, జనవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**

స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలను ఆదివారం పట్టణ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు. అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహనీయుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచి కొప్పు యాదయ్య, కండె భాస్కర్, వెంకటస్వామి గౌడ్, గుండమల్లా జగన్, జంగయ్య గౌడ్ తది తరులు ఉన్నారు.

# ఘనంగా హుస్నాబాద్ మున్సిపాలిటీ ప్రారంభంలో నమస్తే స్టాచ్యూ ఆవిష్కరణ

**హుస్నాబాద్ ,జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



సిద్దిపేట నుండి హుస్నాబాద్ మున్సిపాలిటీ ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్ నమస్తే స్టాచ్యూ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్ తో పాటు పలువురు నేతలు, అధికారులు పాల్గొన్నారు. తరువాత హుస్నాబాద్ జాతీయ రహదారి పై ఏర్పాటు చేస్తున్న క్రీడాకారుల విగ్రహాల పనులను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ మైనారిటీ నేతల సమావేశం




**కరీంనగర్ ,జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దిన్ మాట్లాడుతూ, ముస్లీం మెజారిటీ ఓటర్లు ఉన్న డివిజన్లలో, అలాగే 30 శాతం ముస్లింలు ఉన్న డివిజన్లలో గతంలో కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై పోటీ చేసి, కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన సీనియర్ నేతలకు టికెట్ ఇవ్వాలని కోరారు. సమావేశంలో మైనారిటీ నాయకులు నేహాల్ అహ్మద్, లయీఖ్ ఖాద్రీ, అబ్దుల్ రహ్మాన్, అహ్మద్ ఆలీ, మోసిన్, ఎండీ కలిముద్దీన్, సయ్యద్ ఖమరోద్దీన్, హాజీ షెబాన, మొహమ్మద్ ఖాజా ఖాన్, ఫిరోజ్, మెరాజ్, జమీల్, ఇమ్రాన్, బషీర్, అబ్దుల్ బారి, అజీం, ముజాహిద్, శాహిన్ష, షాహేబాజ్, హసీనా, సిరాజ్, ఆరిఫ్ ఆలీ, అబ్దుల్ గఫార్, షాకీర్, సలీం, మాసూమ్ ఖాన్, ఖాజా ఖాన్, ఖలీల్, జక్కి, అజ్మత్ అహ్మద్, హనీఫ్, విఖార్, ఖాజా మొహమ్మద్ జాఫర్, గౌస్, ఇక్రం, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మైనారిటీ నాయకులు రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని, సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించారు.

# జాతీయ సెమినార్లో కీలకోపన్యాసం చేసిన డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్




**కరీంనగర్ ,జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మహారాష్ట్ర బీడ్ జిల్లా అంబజోగాయి తాలూకాలోని యోగేశ్వరి మహా విద్యాలయ కళాశాల ఆధ్వర్యంలో జీవశాస్త్రాలలో నూతన ధోరణులు, గ్రామీణ ప్రాంత అభివృద్ధి అవకాశాలు మరియు సవాళ్లు అనే అంశంపై జాతీయ స్థాయి సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ కళాశాల వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్ కీలకోపన్యాసం చేశారు. ఆయన గ్రామీణ వ్యవసాయంలో జీవశాస్త్ర నూతన పద్ధతులు, జీవ ఎరువుల ప్రాముఖ్యత, వ్యాధి రహిత మొక్కల పెంపకం, సమీకృత వ్యవసాయ విధానాలు, పర్యావరణ సుస్థిరతపై విశ్లేషణాత్మకంగా మాట్లాడారు. సెమినార్ అనంతరం యోగేశ్వరి ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కనేట్కర్, కన్వీనర్ డాక్టర్ సారిక సంగీకర్‌లు ఆయనను ఘనంగా సన్మానించారు.

# మానవతా సేవకు ఉదాహరణగా నిలిచిన తాటిపల్లి జనార్దన్


**కరీంనగర్ ,జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**




రాష్ట్రంలోనే నెగెటివ్ గ్రూపులకు అడ్డాగా నిలుస్తున్న కరీంనగర్ జిల్లాలో మరోసారి మానవతా సేవకు ఉదాహరణగా నిలిచారు తాటిపల్లి జనార్దన్. వృత్తిరీత్యా గోల్డెన్ ఎరా హై స్కూల్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆయన, సమాజ సేవలోనూ ముందుండి రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. జనార్దన్ ఇప్పటివరకు 52వ సారి అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేశారు. ఇటీవల ముకుంద ఆసుపత్రిలో గర్భశస్త్ర చికిత్స కోసం బోయినపల్లి మహిళ మమతకు తన ఏ నెగెటివ్ రక్తాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రముఖ రక్తదాత గాలిపెల్లి కుమార్ ఆయనను అభినందించారు. గత 20 ఏళ్లుగా అత్యవసర సమయాల్లో రక్తదానం చేసి అనేక ప్రాణాలను కాపాడినందుకు సంతోషంగా ఉందని జనార్దన్ తెలిపారు. ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజులు, పెళ్లిరోజులు, శుభకార్యాల సందర్భాల్లో రక్తదానం చేసి విలువైన ప్రాణాలను రక్షించాలని ఆయన కోరారు. జనార్దన్ చేసిన రక్తదానాన్ని పేషెంట్ కుటుంబ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత అభినందించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు అన్యాయం

### జాగృతి జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్



**కరీంనగర్, జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

: మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలను పూర్తిగా విస్మరించిందని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు రిజర్వేషన్లను తగ్గిస్తూ మోసం చేస్తోందని విమర్శించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ లభించగా, ప్రస్తుతం రాష్ట్రంలో 56 శాతం జనాభా ఉన్నప్పటికీ కేవలం 31 శాతం మాత్రమే రిజర్వేషన్ వర్తిస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు అన్యాయం చేస్తూ వస్తోందని, తెలంగాణలో కూడా వారిని రాజకీయంగా అణచివేస్తోందని హరిప్రసాద్ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు తగ్గించడం వల్ల అనేక చోట్ల బీసీలకు అవకాశాలు రాకపోయాయని, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే విధానం అమలు అవుతోందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ బీసీ రిజర్వేషన్‌పై సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ, రానున్న రోజుల్లో ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు.

# షాద్‌నగర్ మున్సిపాలిటీలో అభివృద్ధి వెలుగులు



**షాద్‌నగర్, జనవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

షాద్‌నగర్ పట్టణానికి ప్రగతి పథంలో కొత్త ఊపిరి నింపుతూ మున్సిపాలిటీలో రూ. 2.90 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటించారు. ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా ప్రతి వార్డులోనూ అభివృద్ధి వెలుగులు ప్రసరించాలని సంకల్పించామని వెల్లడించారు. ప్రస్తుతం మంజూరైన నిధులతో పట్టణంలోని ఒకటవ వార్డులో రెండు సీసీ రోడ్లు, రెండవ వార్డులో కాలువ నిర్మాణం, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద సీసీ రోడ్డు, తొమ్మిదవ వార్డులో సీసీ రోడ్డు, పదవ వార్డులో మరో సీసీ రోడ్డు, పద్నాలుగవ మరియు పదెనిమిదవ వార్డుల్లో రెండు సీసీ రోడ్లు, ఇరవై రెండవ వార్డులో సీసీ రోడ్డు, ఇరవై ఏడవ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు వివరించారు. పనులకు త్వరలోనే శంకుస్థాపన చేసి వెంటనే ప్రారంభిస్తామని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నేతలు మహమ్మద్ అలీ ఖాన్ బాబాయ్, అగునూరు విశ్వం, రఘు నాయక్, అగునూరు బస్వం, అందె మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**ఆమనగల్లు, జనవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**

అభివృద్ధి కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని, ప్రభుత్వం చేపట్టే పథకాలు పేదలకు అందుతున్నాయని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఆమనగల్లు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీశైలం- హైదరాబాద్ ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించి, కేకు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్, మాజీ జెడ్పీటిసి శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గీత, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి యాట నరసింహ, మాజీ సర్పంచి గుర్రం కేశవులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీశైలం, పట్టణ అధ్యక్షుడు మా న్నయ్య, మండల అధ్యక్షుడు జగన్,ఖాదర్,శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, అలీం, నాసర్, మహేష్, శ్రీకాంత్ అభిమానులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పుర సమరానికి కసరత్తు ముమ్మురం

**ఆమనగల్లు, జనవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

ఆమనగల్లు పట్టణంలో పురపోరుకు రిజర్వేషన్లు ఖరారవడంతో రాజకీయ పార్టీల్లో కసరత్తు ముమ్మురంగా సాగుతోంది. అభ్యర్థుల ఎంపికలో గెలుపు వ్యూహాలు రూపొందించే దిశగా ప్రధాన నాయకులు సమాలోచనలు జరుపుతున్నారు. వార్డుల వారీగా ఎవరికి టికెట్ ఇస్తే విజయావకాశాలు మెరుగ్గా ఉంటాయో పరిశీలన జరుగుతోంది. నిన్నటి వరకు మేమంటే మేమున్నామంటూ ఆశాభావం వ్యక్తం చేసిన నాయకులు, రిజర్వేషన్లు వెలువడిన తర్వాత కొంత తగ్గినట్లు కనిపిస్తున్నారు. అనుకూల రిజర్వేషన్ రాకపోవడంతో తటస్థంగా ఉండేందుకు నిర్ణయించుకుంటున్నారు. మరోవైపు గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వాలన్న లక్ష్యంతో ప్రధాన పార్టీలు దూకుడు పెంచుతున్నాయి.



ఇప్పటికే ఆశావాహుల జాబితా సిద్ధం చేసి, రిజర్వేషన్ల ప్రకారం అర్హులైన వారిని వడపోతకు సిద్ధమవుతున్నాయి. ఆర్థికంగా బలమైనవారితో పాటు ప్రజల్లో గుర్తింపు ఉన్నవారికి టికెట్ ఇవ్వాలని యోచిస్తున్నాయి. ఇందుకోసం సర్వేల ద్వారా ప్రజాభిప్రాయాన్ని సేకరించి, మెరుగ్గా నిలిచిన వారికి బీ-ఫామ్ ఇవ్వాలని చూస్తున్నాయి.

**బలమైన అభ్యర్థుల కోసం వేట**

వార్డులతో పాటు చైర్మన్ స్థానాల రిజర్వేషన్లు తేలడంతో ప్రధాన రాజకీయ పార్టీలు అభ్యర్థులను ఖరారు చేసేందుకు సన్నాహాలు మొదలుపెట్టాయి. నోటిఫికేషన్‌కు ముందే బలమైన అభ్యర్థులను గుర్తించేందుకు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌తో పాటు బీజేపీ నేతలు వ్యూహాలకు పదులుపెట్టారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లకు చెందిన ముఖ్య నేతలు పార్టీ అంతర్గత సమావేశాల్లో గెలిచే అభ్యర్థులకే టికెట్లు ఇస్తామని స్పష్టం చేస్తున్నారు. దీంతో కొత్తగా టికెట్ ఆశిస్తున్న వారు, మాజీ కౌన్సిలర్లు, ముఖ్య నేతలు తమకు టికెట్ వస్తుందా లేదా అనే ఆందోళనలో ఉన్నారు. ఇప్పటికే వార్డుల్లో బరిలో దిగేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## గొల్లపల్లి రిజర్వాయర్‌పై బిఆర్ఎస్

# తెరచాటు రాజకీయాలు

**వనపర్తి,జనవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణాన్ని అడ్డుకోవడమే లక్ష్యంగా బి ఆర్ ఎస్ నీతిమాలిన రాజకీయాలకు పాల్పడుతోందని కాంగ్రెస్ నేత సత్యశీల రెడ్డి తీవ్రంగా విమర్శించారు. 2016లో టిఆర్ఎస్ ప్రభుత్వం స్వయంగా జీవో నం.941 జారీ చేసి రిజర్వాయర్‌కు అనుమతులిచ్చి, సర్వేలు పూర్తిచేసిన విషయాన్ని మరిచి నేడు ధర్నాలు చేయడం సిగ్గుచేటని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1100 కోట్లతో రిజర్వాయర్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, భూములు కోల్పోయే రైతులకు గతం కంటే ఎక్కువగా దాదాపు రూ.20 లక్షల వరకు నష్టపరిహారం చెల్లించేందుకు సిద్ధమైందని సత్యశీల రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా వనపర్తి నియోజకవర్గంలోని 42,663 ఎకరాలకు సాగునీరు అందుతుందని



ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం తప్పకుండా జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గోపాల్పేట మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీల రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు అచ్యుత రామారావు, కొంకి వెంకటేష్, రేవల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వాడల పర్వతాలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జమ్మి మల్లేష్, గొల్లపల్లి గ్రామ సర్పంచ్ అనసూయ, చీర్కపల్లి గ్రామ సర్పంచ్ రవి, భాస్కరరావు, శాంతయ్య, సురేష్ గౌడ్, శేఖర్ రావు, బండరాయిపాకుల సర్పంచ్ రాజు, ఉపసర్పంచ్ సుకుమార్ రెడ్డి, పాతతాండ గ్రామ సర్పంచ్ శ్రీను నాయక్, ఎక్కే వెంకటేష్, గౌండ్ల నరసింహ, ఏదుల మండల కాంగ్రెస్ నాయకులు సుకేందర్ రెడ్డి, సురేందర్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ గ్రామంగా

# తీర్చిదిద్దుతాం

**ఎలిగేడు,జనవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**



ఎలిగేడు గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుతామని గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్ సంకల్పం వ్యక్తం చేశారు. ప్రతి ఆదివారాన్ని స్వచ్ఛ దినంగా పాటిస్తూ గ్రామంలోని యువకులు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ పరిధిలోని ప్రధాన రహదారుల వెంబడి అడ్డుగా ఉన్న చెట్లను తొలగించి చెత్తాచెదారాన్ని శుభ్రం చేయడం జరిగిందని, గ్రామ అభివృద్ధి మరియు స్వచ్ఛతలో యువకులను భాగస్వాములను చేసి ఎలిగేడు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడి గ్రామానికి కొత్త వన్నె చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్, వార్డ్ మెంబర్ మధు, నరేందర్, కార్తీక్, సేవా సభ్యులు సతీష్, అడ్డగుట్ట తిరుపతి, అనిల్, ముంజం నరేష్, ఓదెలు, వినోద్, మధుకర్, రవి, సుమన్, సురేష్, రోహిత్, కార్తీక్, నాగేంద్ర, సాయి, కిరణ్‌తో పాటు భారీ సంఖ్యలో యువత పాల్గొని గ్రామ స్వచ్ఛతకు తమ వంతు సహకారం అందించారు.

# క్రీడలు మనప్రాంతానికి గౌరవం తెస్తాయి



**మహేశ్వరం,జనవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని పోరండ్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ మోడీ జయమ్మ కృష్ణయ్య ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, క్రీడలు ఆయా ప్రాంతాలకు గౌరవాన్ని, వన్నెను చేకూర్చుతాయని, ప్రతి ఒక్కరూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. జనవరి 18 నుండి 21 వరకు జరగనున్న ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. గ్రామ యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.

## వాసవి అన్నపూర్ణ సేవా సమితి

# ఆధ్వర్యంలో అన్న వితరణ

**గంగాధర, జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ చౌరస్తాలో శ్రీ వాసవి అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజు అన్న వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతి అమావాస్య రోజున సుమారు 500 మందికి అన్న ప్రసాదం అందజేస్తూ సమితి సభ్యులు సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు. సమాజ సేవలో భాగంగా ఈ కార్యక్రమం స్థానికంగా విశేష స్పందన పొందుతోంది.



# బి'సి లకు రాజ్యాధికారం

# ఫలాలు అందేది ఎప్పుడు?

## (రాజ్యాధికారం బి'సి'ల జన్మహక్కు)

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సం"రాలైనప్పటికి జనాభాలో 70 కోట్లు జనాభాలో 56శాతం వున్న బి 'సి లకు రాజ్యాధికారంలో వాటా లేక పోవడం వల్ల బి 'సి లకు సామాజిక' సాంఘీక 'రాజకీయ 'ఆర్థిక' పంపిణీ న్యాయం అందని ద్రాక్షే అయింది. ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంలో బి' సి లకు సంక్షేమం పేరున ప్రకటించిన పథకాలు వారి జీవన స్థితి గతులను మార్చలేదు.బి 'సి కులాలను తాత్కాలిక స్వల్ప కాలిక తాయిలాలు ఇస్తూ ప్రకటనల మాయా జాలంతో మభ్యపెట్టే వాగ్దానాలతో ఓటు బ్యాంకుగా వాడుకునే రాజకీయసంస్కృతి నెలకొంది.

**రాజకీయ పార్టీల మాటలు నీటి మూటలు**

ఎన్నికల సమయంలో పాలక పార్టీలు ప్రతిపక్ష పార్టీలు బి'సి సాధికారిత కొరకు చట్ట సభల్లో 50 శాతం సీట్లు రిజర్వ్ చేస్తూ అన్ని పార్టీలు తమ ఎన్నికల మెనిపెస్టోలో ప్రకటించి అమలు చేయకపోవడం అధికారానికి వచ్చిన తర్వాత బిసి ల సాధికారిత పట్ల చిత్తశుద్ధి లోపించడం గమనార్హం . రాజకీయ పార్టీలు ఇచ్చిన మాటలు నీటి మూటలైనాయి. సార్వత్రిక ఎన్నికల్లో లోకసభ 'అసెంబ్లీ అభ్యర్థులుగా పోటీ చేయడానికి బి'సిలకు టికెట్లు నిరాకరించడం పాలక పార్టీ ప్రతి పక్ష పార్టీల రాజనీతిగా వర్ధిల్లడం బి 'సి ల పాలిట శాపంగా పరిణమించింది.

**ధనస్వామ్యంగా మారిన ప్రజాస్వామ్యం**

గెలుపు గుర్రాల పేరున జాతీయ 'ప్రాంతీయ పార్టీలు ధనస్వాములకు 'పెట్టుబడి దారులకు ' వ్యాపార వాణిజ్య వేత్తలకు' కార్పోరేట్ సంస్థల ప్రతినిధులకు 'నేరచరితులకు

**టికెట్ల కెటాయింపులో పోటీ పడటం వల్ల దేశంలో స్కామ్'లు 'క్రైంరేట్**

దోపిడీ శక్తులు పెరిగి రాజకీయాలు వాణిజ్య పరమై కార్పోరేట్ శక్తులు రాజకీయాలను శాసిస్తున్నాయని ప్రజాస్వామిక న్యాయానికి విఘాతంగా పరిణమించి ప్రజాస్వామ్య వ్యవస్థ పతనమయ్యే ప్రమాదముందని సామాజిక 'పాలనా' రాజనీతి వేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**బి'సిలు' ప్రజాస్వామిక న్యాయం అంబేద్కర్**

ఎన్నికల్లో విజయానికి ధనమే గీటురాయి కావడం ధన ప్రభావం కుల ప్రభావం కీలకం కావడం వల్ల పేదవర్గాలకు చెందిన బి 'సి అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందుకు రావడం లేదు.దేశ జనాభాలో10 శాతాని కంటె తక్కువ వున్న అగ్రకులాల వారు చట్టసభల్లో ప్రవేశించి రాజ్యాధికారం చెలాయించగా జనాభాలో 56 శాతంవున్న బి సి.లు రాజ్యాధికారానికి దూరంగా ఉండే విచిత్ర పరిస్థితులు( వైపరీత్యాలు)చోటుచేసుకున్నాయి .ఎవరి కులాల దామాషా ప్రకారం వారి హక్కులు పొందడమే ప్రజాస్వామిక న్యాయం అన్న బాబా సాహెబ్ అంబేద్కర్ వాక్య మన పాలకులకు కనువిప్పు కావాలి.

**ప్రజాస్వామ్యం సమాన వాటా**

ప్రజాస్వామ్య దేశంలో అన్ని కులాల వారికి వారి జనాభా నిష్పత్తి ప్రకారం ప్రజాస్వామ్యంలో ప్రాతి నిధ్య వాటా కల్పించాలి. స్వేచ్ఛా సమానత్వం 'సౌభ్రాతృత్వం' సమాన అవకాశాలు అందరికీ కల్పించినప్పుడే దేశంలో ఐక్యత సమైక్యత' సమగ్రత ' సమానత్వం సౌభ్రాతృత్వం శాంతి సుస్తిరాభివృది సాధ్యమై సమాగ్రాభివృధి జరుగుతుంది .

లికేంద్ర ప్రభుత్వ గణాంకాలు ' 'బి 'సి ల ప్రాతినిధ్యంలి దేశంలో బి సి 'లకు రాజ్యాంగబద్ధమైన హక్కులు' రాజకీయ హక్కులు భద్రత 'రక్షణ కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ప్రకారం 75 ఏళ్ల స్వాతంత్ర భారత్ లో రాజకీయ రంగములో బి'సి ల ప్రాతినిధ్యం14 శాతం దాట లేదని వెల్లడించింది.

**కేంద్ర మంత్రి వర్గంలో రాష్ట్ర మంత్రి వర్గంలో లోకసభ 'రాజ్యసభ**

రాష్ట్ర 'అసెంబ్లీలో 'కౌన్సిల్ ల్లో బి' 'సి ల ప్రాతినిధ్యం పై జరిగినసర్వేలో ఆసక్తి కరమైన అంశాలు వెళ్ళడైనాయి.దేశములో బి' సి'ల జనాభా 70కోట్లు జనాభాలో 56 శాతం వున్న బి 'సి లకు 96 యేళ్ల నాటి డాటా ప్రకారం రిజర్వేషన్స్ కొనసాగుతున్నాయి.10 ఏళ్ళకు ఒక సారి జరిగే జనాభా లెక్కల్లో ఎస్సీ' ఎస్టీ' ఆదివాసీల జనాభాను మాత్రమే లెక్కించి దేశంలో ఓ' బీ సీ' ల లెక్కతెల్చకపోవడం సరైంది కాదు. బ్రిటిష్ పాలన లో 1884సం"లో జ్యోతిరావు పూలేబి 'సి ల సామాజిక 'ఆర్థిక రాజకీయ సమస్యలపరిష్కారానికి బి 'సి 'లకు రిజర్వేషన్స్ ప్రవేశ పెట్టాలని హంటర్ కమిషన్ కు సమర్పించిన విజ్ఞప్తి బ్రిటిష్ పాలనలో అమలుకు నోచకోలేదు.

**అమలుకాని మండల్ కమిషన్ సిఫార్సులు**

జనతా పార్టీ అధికారంలో వున్నపుడు జనతా ప్రభుత్వం 1979 లో ఏర్పాటైన బి'పి మండల్ కమిషన్ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో 10 యేళ్ల పాటు ' ఒ బి 'సిలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న సిఫార్సు అమలుకు నోచుకోలేదు.90 ఏళ్ళలో బి 'సి ల జనాబా పెరిగినప్పటికి చట్టసభల్లో బి'సిల కు రిజర్వేషన్స్ కల్పించలేదు.

2010 లో కర్ణాటక ప్రభుత్వం ఒ'బి'సి లకు స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించగ సుప్రీమ్ కోర్టు కొట్టివేసింది.

స్థానిక సంస్థల్లో బి 'సి ల రిజర్వేషన్స్ రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై ఆదారపడం వల్ల రిజర్వేషన్స్ గల్లంతయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.నేటికీ బి 'సి'లకు రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం 14 శాతం మించక పోవటం వల్ల బి 'సి ల సంక్షేమం అభివృధి ఆశించిన మేరకు జరుగలేదు.75 యేళ్ల



ప్రజాస్వామ్య గణతంత్ర భారత్ లో బి 'సిలకు రాజ్యాంగ బద్ధంగా సామాజిక 'ఆర్థిక 'రాజకీయ 'పంపిణీ న్యాయం జరుగలేదు. ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్స్ ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. అన్నిటా బి :సి లకు అన్యాయం జరిగింది.

**బి'సి'లకు అన్నిరంగాల్లో నిర్లక్ష్యం**

రాజ్యాంగంలో చట్ట సభలకు ఎ'సీ 'ఎస్టీలకు సీట్ల రిజర్వేషన్స్ ప్రవేశ పెట్టి దేశ జనాభాలో 56 శాతం వున్న బి'సి లకు చట్టసభల్లో సీట్లు రిజర్వేషన్స్ ప్రవేశ పెట్టక అణిచివేశారు. బి'సిలు

తమ ఓటుద్వారా ప్రభుత్వాల ఏర్పాటు ప్రక్రియలో వాడుకొని. రాజ్యాధికారంలో వాటా ఇవ్వక బి 'సి లను అంటరాని వారుగ చూస్తూ ఆమడ దూరంలో వుంచడం అమానుషం అసమంజసం. జనాభా దామాషా ప్రకారం సకల సామాజిక రంగాల్లో బి 'సి లవాట బి'సి'లకె కేటాయించాలి. పూలే 'అంబెడ్కర్ 'పెరియార్ సాహు మహారాజ్ 'బిపి మండల్ కాన్షిరాం మహనీయుల త్యాగ పూరిత ఉద్యమాల వల్ల బి 'సి లకు రేస్ర్వేషన్స్ వాదన బలపడింది. రిజర్వేషన్స్ వల్లనే హక్కులకు రక్షణ బి 'సి ల సమగ్రాభివృది సాద్యం అవుతుంది అన్న మహనీయుల వాక్యను స్పూర్తిగా తీసుకొని బి 'సి బహుజన నాయకులు బి 'సి ల సాధికారిత కొరకు పోరాటం చెయ్యాలి.దేశ ప్రజలకు ఆహారోత్పత్తి చేస్తూ నాగరిక సమాజం అవసరాలు తీర్చే కులవృత్తులు ఉత్పత్తి కులాలు మానవ మనుగడకు దోహదపడే బి'సి కులాల సమస్యలు పరిష్కరించ బడాలంటే చట్టసభల్లో బి 'సి కులాలకు 50 శాతం సీట్లు రిజర్వ్ చెయ్యాలి. రాజ్యాధికారం లో బి 'సి ల వాటా పెరగాలి.

దేశంలో ఉద్యోగ రంగములో బి 'సి ల వాటా 9 శాతం' పారిశ్రామిక రంగములో బి 'సి ల వాటా 1 శాతం మాత్రమే వుంది. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల్లో బి 'సి ల వాటా 5 శాతం దాటలేదు.

**బి'సి ల జనగణన ప్రయోజనాలు**

బి 'సి జనగణన జరిగితే బి 'సి ల జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించబడి ప్రభుత్వ పథకాలు సమర్ధవంతంగా అమలు అవుతాయి.

పంపిణీ న్యాయం సంక్షేమ పథకాలకు నిధుల మంజూరు వినియోగం అభివృధి పథకాలలో బి 'సి ల భాగస్వామ్యం పెరిగి సామాజిక ఆర్థిక పంపిణీ న్యాయం చేకూరుతుంది.

**బి'సిల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి**

విద్య 'ఉద్యోగ రంగాలలో 'సామాజిక రంగాలలో వెనుకబడిన కులాల లకు ప్రాతినిధ్యం కలుగుతుంది.

బి 'సి వర్గాలకు చెందిన వారు ఐ 'ఎ 'ఎస్ 'ఐ'పి"ఎస్' అధికారులుగా ఉపాధి పొంది పాలనలో బి 'సి ల భాగస్వామ్యం పెరిగి సామాజిక పీడన అంతరిస్తుంది సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలు అంతరిస్తాయి. ఆత్మగౌరవం ఇనుమడిస్తుంది జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి.

**బిసి జనగణన పీడిత కులాల సంక్షేమం**

.ప్రపంచములో అనేక దేశాల ప్రభుత్వాలు పీడిత తాడిత దళిత ఉపేక్షిత వర్గాలను సామాజిక ఆర్థిక రాజకీయ వైద్య విద్య రంగాలలో సమగ్ర వికాసం కోసం కృషి చేస్తూ వుంటే మన దేశంలో ప్రభుత్వాలు పీడిత కులాలను అణిచివేతకు దోపిడీకీ గురి చేస్తూ రాజ్యాధికారం లోవాటా ఇవ్వకుండా ఉదాసీనత నిర్లక్ష్యానికి పాల్పడటం శోచనీయం.

**బి'సి సాధికారిత అధ్యయన కమిటీ**

కేంద్ర ప్రభుత్వం 75 ఏళ్ల స్వాతంత్ర కాలంలో దేశ జనాభాలో 56 శాతం వున్న బి 'సి ల సామాజిక 'ఆర్థిక 'రాజకీయ 'విద్య వైద్య 'ఆరోగ్య రంగాలలో శాస్త్ర సాంకేతిక 'వ్యాపార 'వాణిజ్య ఉద్యోగ 'రంగాల్లో సాధించిన ప్రగతి పురోగతి మీద అన్ని రంగాలలో బి 'సి లు ఎదుర్కొంటున్న సమస్యల మీద బి 'సి ల అభివృధి సంక్షేమం కొరకు అమలైన చట్టాలు వాటి పలితాల పట్ల సామాజిక వేత్తలు ఆర్థిక వేత్తలు' పాలనావేత్తలు న్యాయ నిపుణులతో అధ్యయన కమిటీ వేసి బి 'సి ల సాధికారిత పట్ల సమగ్ర అధ్యయనం చేయాలి . 75యేళ్ల స్వాతంత్ర కాలంలో బి'సి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి నరేంద్ర మోడీ గారు ప్రధాన మంత్రి పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను పరిష్కరించారు . **"సబ్కాసాత్ సబ్కావికాస్ సబ్కా విశ్వాస్ "** లక్ష్యాలతో పాలనలో దూసుకు వెళుతున్న ప్రధాన మంత్రినరేంద్ర మోడీ గారు చట్ట సభల్లో బి 'సి లకు50 శాతం సీట్లు రిజర్వేషన్స్ బి 'సి జన గణన బి 'సి లకు సబ్ ప్లాన్ ప్రవేశ పెట్టీ బిసి ల సమగ్ర వికాసంలో నూతన చరిత్రను సృష్టించాలని ఆశిద్దాం . కేంద్ర మంత్రివర్గంలో బి 'సి ల కొరకు మంత్రిత్వ శాఖను ఏర్పాటు చెయ్యాలి. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ కమిషన్ తరహాలో బి 'సి కమిషన్ ఏర్పాటు చేసి చట్టబద్ధ అధికారాలతోపూర్తి స్థాయి చైర్మెన్ 'పాలక మండలిని నియమించి స్వతంత్ర ప్రతిపత్తి కల్పించాలి.బి.సి ల సాధికారిత సాధనకు తోడ్పడాలి.

వివిధ రాజకీయ పార్టీలు బి 'సి లను ఓటు బ్యాంకుగా వాడుకునే సంస్కృతి మానుకోవాలి. చట్ట సభలకు సీట్ల కేటాయింపులో బి 'సి 'లకు ప్రాధాన్యత ఇవ్వాలి.

వివిధ రాజకీయ పార్టీలు బి 'సి లకు జిల్లా శాఖ 'రాష్ట్రశాఖ అధ్యక్షులుగా భాధ్యతలు ఇవ్వాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లే అదే తరహాలో రాబోయే అసెంబ్లీ లో బి 'సి లకు టిక్కేట్లు కేటాయించి తెలంగాణ మోడల్ దేశానికి చాటాలి .బి'సిలు స్వశక్తి తో ఎదుగాలి. బి 'సిలు ఓటు వేసే స్థాయి నుండి శాసనాలు చేసి శాసించే స్థాయికి ఎదుగాలి.బి'సి ఓటర్లు అధికంగా వున్న నియోజక వర్గాలలో బి 'సి లే పోటీ చేసి తమ సత్తా చాటాలి. బి 'సి ల జనాభా గణన కులాల వారిగా జనాభా గణన చేసి కులాల వారిగా పథకాలు రూపొందించి బడ్జెట్లో నిధులు కేటాయించాలి. లోకసభ' రాజ్య సభ రాష్ట్ర అసెంబ్లీలో' కౌన్సిల్ ల్లో బి 'సి లకు సీట్లు రిజర్వ్.చేస్తూ పార్లమెంట్లో బిల్లు ప్రవేశ పెట్టాలి 75 ఏళ్ల లొ చట్టసభ ల్లోకి ప్రవేశించని కులాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి .జనాభాలో మే మెంతో రాజ్యాధికారంలో అంతే వాటా ఇవ్వాలి.

**బిసి లకు శిక్షణ**

బి'సి లకు రాజ్యాంగం ప్రాథమిక హక్కులు రాజకీయ హక్కులు ఎన్నిక విధానం రిజర్వేషన్స్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఏర్పాటు కేంద్ర రాష్ట్ర ఉమ్మడి జాబితా స్థానిక సంస్థల పరిపాలన విధానాలు బిసి కమిషన్ అధికారాలు భూమి విధానం 'భూవివాదాలు 'రెవెన్యూ పాలన మీద నిపుణులచేత శిక్షణా తరగతులు నిర్వహించి రాజ్యాంగం పట్ల పరిపాలన పట్ల అవగాహన చైతన్యం కలిగించాలి.బి 'సి లకు సన్నబియ్యం కాదు సమాన విద్యకావాలి . సమాన అవకాశాలు కావాలి .సంక్షేమ పథకాలతో పాటు ఆర్థిక సామాజిక రాజకీయ సమానత్వం కావాలి. సకల సామాజిక రంగాల్లో మేమెంతో మాకంత వాటా కావాలి.బి 'సి లు బి 'సి కుల సంఘాల నాయకులు కులాల పేరున విడిపోకుండా బి 'సి స్పృహతో ఐక్య పోరాటాలు చెయ్యాలి .రాజ్యాధికారం బి 'సిల ల జన్మహక్కు.బి 'సి ల ఆత్మగౌరవం కోసం సామాజిక ఆర్థిక వికాసమే లక్ష్యంగా మేధావులు విద్యావంతులు చట్ట సభల్లో బిసి లకు 50 శాతం సీట్లు రిజర్వేషన్స్ బి 'సి జనగణన కొరకు ఉద్యమించాలి. బీహార్ రాష్ట్ర ప్రభుత్వం మాదిరి దేశములో బిసి కులగణన చెయ్యాలి. బిసి లకు సబ్ ప్లాన్ ప్రకటించాలి. బడ్జెట్లో బిసి లకు జనాభా ఆధారంగా భారీ స్థాయిలో నిధులు బడ్జెట్ కేటాయించాలి. బి 'సి లను ఓటు బ్యాంకు సుస్థిరతకు గాకుండా వారి ప్రగతికి పురోగతికి ప్రభుత్వం సమగ్రమైన బి 'సి పాలిసీని రూపొందించి వెనుకబడిన కులాల జీవితాలలో నూతన వెలుగులు నింపాలి. బి'సి 'ల ఐక్య చైతన్య ఉద్యమాలులి రాజ్యాధికారం తోనే బి'సి ల సమగ్రాభివృద్ధి జరుగుతుంది 'బి 'సి ప్రజలను సామాజికంగా రాజకీయంగా చైతన్య పరచాలి. బి'సి ల ఐక్య ఉద్యమాలలో ప్రతి బి 'సి క్రియాశీలకంగా పాల్గొనాలి. అన్ని రకాల ఉద్యమాలలో ఆత్మగౌరవ ఉద్యమాలలో పాలుగొన్న బి'సి లు తమ జాతి ఆత్మగౌరవ కోసం రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి.

**వ్యాసకర్త**

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనమిక్ ఫోరం
హైదరాబాద్
9440245771



## ఘనంగా నందమూరి తారకరామారావు 35వ వర్ధంతి





**అబ్దుల్లాపూర్ మెట్,జనవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలోని బస్ స్టాప్ చౌరస్తాలో విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 35వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అబ్దుల్లాపూర్ మెట్ టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిపల్లి వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మంగళపల్లి మహేష్ ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ ఆయనకు పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అబ్దుల్లాపూర్ మెట్ గ్రామ సర్పంచ్ విజయ శ్రీశైలం గౌడ్, వార్డు సభ్యుడు తోర్పు నూరి రమేష్ గౌడ్ హాజరయ్యారు.మాజీ కవాడిపల్లి సర్పంచ్ దూసరి సుజాత యాదయ్యతో పాటు టి. ప్రవీణ్ కుమార్, దశరథ, బాలరాజ్, మంగళపల్లి లింగం, బాబు, శంకర్, అనిల్, విష్ణు కుమార్, యాదయ్య, రమేష్ యాదవ్, అజీమ్ ఖాన్, శ్రీకాంత్, సతీష్ తదితరులు పాల్గొని ఎన్టీఆర్ సేవలను స్మరించారు.

## మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

–కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం





**వర్ధన్నపేట, జనవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మల్లికార్జున స్వామి వారిని వేడుకున్నట్లు కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం తెలిపారు. ఆదివారం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారిని కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వేద పండితుల ఆశీర్వాదాలు తీసుకొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.అనంతరం ఈగ మల్లేశం కు శాలువా కప్పి సన్మానం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సేవాలాల్ మహారాజ్ తండా సర్పంచ్ దంపతులపై దాడి

**హుస్నాబాద్, జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** : అక్కన్నపేట మండలం సేవాలాల్ మహారాజ్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ జరుపుల సునీత రాజు నాయక్ దంపతులపై శనివారం కొంతమంది గ్రామస్థులు దాడి చేశారు.సర్పంచ్ సునీత వివరాల ప్రకారం, గ్రామపంచాయతీకి కేటాయించిన స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించగా, దాన్ని అడ్డుకోవడంతో తమపై దాడి జరిగిందని తెలిపారు. తండాలో తాను గెలిచినప్పటి నుంచి సూటిపోటి మాటలతో హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచిన తనకు ప్రభుత్వం న్యాయం చేసి, దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలని కోరారు. తనకు, తన భర్తకు ప్రాణహాని ఉందని సునీత ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది.

# తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ఎన్టీఆర్

**తెలుగుదేశం పార్టీ వరంగల్ ఉమ్మడి జిల్లా,ఆల్ ఇండియా ఎన్టీఆర్ అభిమాన సంఘం జాతీయ గౌరవ అధ్యక్షులు ఈగ మల్లేశం**



**వరంగల్, జనవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):** నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ వరంగల్ ఉమ్మడి జిల్లా,ఆల్ ఇండియా ఎన్టీఆర్ అభిమాన సంఘం జాతీయ గౌరవ అధ్యక్షులు ఈగ మల్లేశం అన్నారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు,పేదల పెన్నిధి , బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, దివంగత నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హనుమకొండ పోలీస్ హెడ్ క్వార్టర్స్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి ఈగ మల్లేశం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం ఈగ మల్లేశం మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే పేదలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం లభించాయన్నారు. ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీ వెనుకబడిన వర్గాల వారికి రాజకీయాలలో అవకాశాలు కల్పించిన గొప్ప నాయకుడని ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడం ఒక చరిత్ర అయితే , తన పాలన దక్షతతో అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించి పేదల దేవుడుగా ఎన్టీఆర్ కీర్తించబడ్డాడన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం , మండల వ్యవస్థ పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు ఆడపిల్లకు ఆస్తిలో సమాన హక్కు చట్టాన్ని తీసుకురావడం లాంటి పథకాలు నేటికీ కొనసాగుతూ ఉన్నాయంటే అదే ఎన్టీఆర్ గొప్పతనం ఈగ మల్లేశం అన్నారు.ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా టిఆర్ఎస్ అధినేత,తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల కేసిఆర్ కు ఎన్టీఆర్ యొక్క జయంతి, వర్ధంతిని అధికారికంగా జరపమని విన్నవించుకున్నానని, పలుసార్లు కలిసి మెమొరండం ఇవ్వడం కూడా జరిగింది.అయినా వారు పట్టించుకోలేదు.ఎన్టీఆర్ అనేవాడు అందరివాడు. ఒక ప్రాంతానికో ఒక రాష్ట్రానికో సంబంధించిన వ్యక్తి కాదు. ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉంటే అక్కడ అందరి హృదయాలలో నిండుగా ఉన్నటువంటి వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ప్రజా పాలనతో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివారం చారిత్రాతకమైనటువంటి నిర్ణయాన్ని వరంగల్ జిల్లాలో క్యాబినెట్ సమావేశాన్ని నిర్వహించడం దీన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నానని,చరిత్రలో నిలిచిపోయే ఘట్టంగా ఇది ఉంటుందని వారికి విన్నవించుకుంటున్నా అన్నారు. అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చొరవతో ఎన్టీఆర్ జయంతి వర్ధంతిని అధికారికంగా చేపట్టే విధంగా క్యాబినెట్లో నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఎన్టీఆర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుల్లూరు అశోక్ కుమార్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ వెలగందల రవీందర్ గుప్తా, పోతరాజు అనిల్ కుమార్, కందుకూరి నరేష్, కొంగర ప్రభాకర్, అనిశెట్టి సతీష్, కమ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, ప్రసాదు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ 30వ వర్ధంతి



**ఎల్బీనగర్, జనవరి 18 ( నీలగిరి ఎక్స్ ప్రెస్) :** వనస్థలిపురం ఎన్టీఅర్ చౌరస్తా వద్ద తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఎన్టీ అర్ విగ్రహానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి తో కలిసి ఆయన విగ్రహాన్ని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు






**వెల్దండ, జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** -- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ సందర్భంగా యెన్నం హాస్పిటల్ వారి సహకారంతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించారు.స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ, మట్ట వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ కమిషన్ సభ్యులు బాలాజీ సింగ్, ఉప సర్పంచ్ శీను, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభల అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ వేడుకలో వెల్దండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్, పర్వత్ రెడ్డి, జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, ఎండి రషీద్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు మట్ట భరత్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన వేడుకలను మరింత వైభవోపేతంగా మార్చారు.

## లష్కర్ గూడ ఎల్‌పిఎల్ సీజన్ 11 విజయవంతం







**అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** -- రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలోని లష్కర్ గూడ గ్రామంలో ఎల్‌పిఎల్ సీజన్ 11 క్రికెట్ ఫైనల్ ఉత్సాహభరితంగా జరిగింది. గ్రామ సర్పంచ్ అల్లి అయిలయ్య యాదవ్ చేతుల మీదుగా విజేతలకు షీల్డ్ అందజేయడం జరిగింది.ఫైనల్లో చెరుకూరి రియల్ ఎస్టేట్ టీమ్ అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచి, 35 వేల రూపాయల నగదు బహుమతిని అందుకుంది. రన్నరప్‌గా నిలిచిన గ్రేస్ పాడ్ టీమ్‌కు 20 వేల రూపాయలు బహుమతిగా ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా లష్కర్ గూడ ఉప సర్పంచ్ కరిమెల రాజు, వార్డు సభ్యులు సుర్వి రజిత, శ్రీకాంత్ గౌడ్, గుండె శివప్రసాద్, సిద్ధ గొని యాదయ్య, అబ్దుల్లాపూర్ మెట్ గ్రామ సర్పంచ్ మందుగుల విజయ శ్రీశైలం గౌడ్, మండల మాజీ జడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ






**ఎల్బీనగ్ , జనవరి 18( నీలగిరి ఎక్స్ ప్రెస్)** సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడంతో పాటు సంప్రదాయాలను కాపాడాలనే ఉద్దేశంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హస్తినాపురం ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మధుసూదన్ గుప్తా తెలిపారు. అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధ్యక్షులు తెలిపారు. ఈకార్యక్రమం విజయవంతంగా సాగేందుకు ఆర్యవైశ్య సంఘం సభ్యులు సహకారం అందించగా, స్థానిక పెద్దలు మహిళా మణుల సేవలను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగాలని పలువురు ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హస్తినాపురం ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టిన ఉప్పల



ఎల్బీనగర్ , జనవరి18 (నీలగిరి ఎక్స్ ప్రెస్ : అమావాస్య సందర్భంగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో రామంతపూర్ లో తన తల్లి తండ్రులు కీశే ఉప్పల అనంతలక్ష్మీ – ఉప్పల విశ్వనాథం గార్ల జ్ఞాపకార్థం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టిన TPCC ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త , వారి సతీమణి IVF ప్రథమ మహిళ ఉప్పల స్వప్న పెద్ద కుమారుడు ఉప్పల సాయి కిరణ్ చిన్న కుమారుడు ఉప్పల సాయి తేజ తో కలిసి నల్ల పోచమ్మ దేవాలయం లో పూజలు నిర్వహించిన నైవేద్యం సమర్పించి అన్నప్రసాద వితరణ కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. ఈ సందర్భగా అన్ని దానాల కన్న అన్నదానం గొప్పది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో Uppal Contested MLA Parameshwar Reddy , మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఆర్య వైశ్య ఫెడరేషన్ అధ్యక్షుడు పాండు గుప్త , ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రమేశ్ , కోశాధికారి శ్రవణ్ , ప్రధాన కార్యదర్శి పబ్బా శేఖర్ , కటకం శ్రీనివాస్ , IVF సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కాచం కృష్ణమూర్తి గారు తదితరులు పాల్గొన్నారు.




## మున్నూరుకాపు సంఘం డైరీ ఆవిష్కరణకు గంగుల కమలాకర్ ఆహ్వానం



కరీంనగర్ ,జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ ఆవిష్కరణ మహోత్సవానికి రావాల్సిందిగా కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను సంఘం అధ్యక్షుడు పుట్ట పురుషోత్తం రావు ఆహ్వానించారు.ఆదివారం ఆయన నివాసంలో సంఘం బాధ్యులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, ఈనెల 25న సికింద్రాబాద్‌లో జరగనున్న కార్యక్రమానికి ఆహ్వాన పత్రాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పురుషోత్తం రావు మాట్లాడుతూ, డైరీ ఆవిష్కరణతో పాటు ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన మున్నూరుకాపు సర్పంచులను సన్మానించనున్నట్టు తెలిపారు. బహుజనుల రాజ్యాధికార సాధన కోసం కాపులందరూ కృషి చేస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్, రాష్ట్ర కార్యదర్శి ఈసంపల్లి వెంకన్న, ఉపాధ్యక్షులు మంగళారపు లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడు బొమ్మ రాధాకృష్ణ, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, నాయకులు కూరగాయల తిరుపతి, కర్ర సూర్యశేఖర్, మిడిదొడ్డి నవీన్, నాయకురాలు కన్జర్ల రేణుక తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన అశ్వితకు ఘన సన్మానం



గంగాధర, జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం 3వ వార్డ్‌కు చెందిన గుజ్జేటి మల్లేశం చిన్న కుమార్తె గుజ్జేటి అశ్విత జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైంది. ఈ నెల 21న మణిపూర్‌లోని ఇంఫాల్‌లో జరిగే పోటీలకు వెళ్లాల్సి ఉన్నప్పటికీ కుటుంబ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో ప్రయాణ ఖర్చులు భారమయ్యాయి.ఈ నేపథ్యంలో బీజేపీ చొప్పదండి పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్ కుమార్‌ను సంప్రదించగా, ఆయన అశ్విత ప్రతిభను గుర్తించి శాలువాతో సత్కరించి 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డ్ వాసులు కొమ్మనవేని విఠల్, చిల్ల శ్రీను, చిల్ల మహేష్, గౌరవేణి మధు, పొన్నాల రాజేష్, రాహుల్, అభి, మని సాయి, సాయి తేజ, మనోజ్, అజయ్, త్రినేష్, మనీష్ తదితరులు పాల్గొన్నారు. అశ్విత ప్రతిభకు గుర్తింపు లభించడం స్థానికంగా ఆనందాన్ని కలిగించింది.

# సాయి నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ యం. అశోక్ కుమార్ ని సన్మానించిన ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య






హైదరాబాద్ , జనవరి18 ( నీలగిరి ఎక్స్ ప్రెస్) : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికైన నూతన సర్పంచులను కురుమ ప్రజా ప్రతినిధులను తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యం లో హైదరాబాదులో సన్మానం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ . తెలంగాణ ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య . కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గే మల్లేష్ గారు హాజరు అయ్యారు. సమావేశ ప్రాంగణంలో డాక్టర్ ఎం. అశోక్ కుమార్ ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని బిర్లా ఐలయ్య ప్రారంభించారు. సమావేశంలో పాల్గొన్న నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, అందరూ బీపీ, మరియు షుగర్, కంటి పరీక్షలను చేయించుకున్నారు. గ్రామాల ప్రజలకు ప్రతి నిత్యం అందుబాటులో ఉంటాను అని డాక్టర్ ఎం. అశోక్ కుమార్ గారు తెలిపారు. ఎవరికైనా కిడ్నీ మరియు ఎముకలు, డయాబెటిస్ సమస్యలు ఉంటే సైదాబాద్ లోని సాయి నర్సింగ్ హోమ్ లో తమను సంప్రదించవలసింది గా డాక్టర్ ఎం. శంకర్ ఆనంద్, మరియు డాక్టర్ ఎం. శృతి అందుబాటు లో ఉంటామని తెలిపారు. సర్పంచులు వారి గ్రామాలలో ఉచిత ఆరోగ్య శిబిరాలకు తమను సంప్రదించాలని కోరారు.

# కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయంచేస్తాం

## – రాజేందర్ రావు



కరీంనగర్ ,జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడి పనిచేసిన సీనియర్ నాయకులు, కార్యకర్తలకు తప్పకుండా నామినేటెడ్ పదవులు దక్కుతాయని, ఎవరు నిరుత్సాహపడవద్దని హామీ ఇచ్చారు.ఆదివారం సాయంత్రం 29వ డివిజన్ కిసాన్ నగర్‌లో తాండ్ర శంకర్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డివిజన్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి, బస్తీ బాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటా తిరిగి ప్రచారం చేశారు.రాజేందర్ రావు మాట్లాడుతూ, సర్వే ఆధారంగా అధిష్టానం టికెట్లు కేటాయిస్తుందని, గత పది సంవత్సరాలుగా పార్టీ కోసం శ్రమించిన జీడి రమేష్, కల్వల రామచందర్, మహేష్ వంటి నేతలకు నామినేటెడ్ పదవులు దక్కేలా కృషి చేస్తానని తెలిపారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, వారిని ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి అందరూ కృషి చేయాలని, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తాండ్ర శంకర్ బాబు, గసికంటి కుమార్, జీడి రమేష్, గండి రాజేశ్వర్, గండి శ్యామ్, గండి గణేష్, కాసారపు కిరణ్ కుమార్, గోశిక శంకర్, సముద్రాల అజయ్, వద్లూరి శ్రీనివాస్, వివిధ కుల సంఘాల నాయకులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నగరపాలక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేస్తాం

## ఎమ్మెల్యే గంగుల కమలాకర్



కరీంనగర్ ,జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) కరీంనగర్ నగరపాలక సంస్థపై గులాబీ జెండా ఎగరవేస్తామని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. 42వ డివిజన్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రఘునాథరావు బిఆర్ఎస్ పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి మేయర్ పీఠాన్ని దక్కించుకుంటామని తెలిపారు. ఓటర్ లిస్టులో తప్పులు సరిదిద్దడం, రిజర్వేషన్లలో మార్పులను అడ్డుకోవడం తమ విజయమని పేర్కొన్నారు. నగర మేయర్ పదవి బీసీలకు కేటాయించడంతో బీసీలంతా ఒక్కటై బిఆర్ఎస్‌కు మద్దతు ఇస్తారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల పాలనలో తెలంగాణకు అభివృద్ధి శూన్యమని, కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని గుర్తు చేశారు. తమ హయాంలో కరీంనగర్‌కు వేల కోట్ల రూపాయల నిధులు తెచ్చి అభివృద్ధి చేశామని, కేబుల్ బ్రిడ్జి, మానేరు రివర్ ఫ్రంట్, అందమైన కూడళ్లు నిర్మించామని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వాలు రోడ్ల గుంతలు పూడ్చడానికి కూడా నిధులు తెచ్చుకోలేదని విమర్శించారు.నగర అభివృద్ధి కోసం అవినీతి రహిత పాలనతో పనిచేస్తామని, మరోసారి బిఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్ రావు, దిండిగాల మహేష్, గందె మహేష్, బోనాల శ్రీకాంత్, వాల రమణారావు, ఎడ్ల అశోక్, నాయకులు సుంకిశాల సంపత్ రావు, జువాడి రాజేశ్వరరావు, పలువురు బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన యువకుడు

గోదావరిఖని:,జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) గోదావరిఖని జవహర్ నగర్ సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గోదావరిఖని ప్రగతినగర్ కు చెందిన గోషిక సాత్విక్(23) ఆదివారం తెల్లవారుజామున కరీంనగర్ లోనే ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. పరశురాం నగర్ కు చెందిన స్నేహితుడు కార్తికేయతో కలిసి రమేష్ నగర్ నుండి జవహర్ నగర్ స్టేడియం వైపు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడిన కార్తికేయ గోదావరిఖనిలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సాత్విక్ హైదరాబాదులోని ప్రైవేట్ కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు.



ఒక్కగానొక్క కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఖమ్మంలో జరిగిన సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు భారీగా హాజరైన కరీంనగర్ శ్రేణులు




**కరీంనగర్, జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఖమ్మం నగరంలో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభకు కరీంనగర్ జిల్లా సిపిఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల శ్రేణులు భారీగా తరలి వెళ్లారని జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు.ఆదివారం ఎస్సార్ అండ్ బిజిఎన్నార్ మైదానంలో జరిగిన ఈ సభకు రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షత వహించారు. జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు నలభై దేశాల కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు, జాతీయ--రాష్ట్ర నాయకులు హాజరయ్యారు.లక్షలాది మంది పాల్గొన్న ఈ సభలో కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల ఉద్యమ ప్రస్థానంలో సాధించిన విజయాలను నాయకులు వివరించారు. రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా సిపిఐని బలోపేతం చేయాలని వక్తలు దిశా నిర్దేశం చేశారు.కరీంనగర్ జిల్లా నుంచి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, అందే స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, కొయ్యడ సృజన్ కుమార్, గూడెం లక్ష్మి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బత్తుల బాబు, నాగెల్లి లక్ష్మారెడ్డి, బోయినీ తిరుపతి, పిట్టల సమ్మయ్య, న్యాలపట్ల రాజుతో పాటు దాదాపు రెండు వేల మంది కార్యకర్తలు సభలో పాల్గొన్నారు.

# హుస్నాబాద్ అభివృద్ధి నా బాధ్యత

### -- మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్ ,జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** హుస్నాబాద్ ప్రజలు తనను శాసన సభ్యుడిగా ఎన్నుకున్న తరువాత ఐదేళ్లలో జరగాల్సిన అభివృద్ధి తన బాధ్యతేనని, జరగకపోయినా తన బాధ్యతేనని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.రెండు సంవత్సరాలుగా ప్రణాళికబద్ధంగా విద్య, వైద్యం, రోడ్లు, భవనాలు, టూరిజం, ఇరిగేషన్, పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి కల్పనపై ముందుకు సాగుతున్నామని తెలిపారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని చెప్పారు.నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళు మంజూరు చేశామని, హుస్నాబాద్ పట్టణంలో మొదటి దశలో 171 ఇళ్లు, ఇప్పుడు 372 ఇళ్లు మంజూరయ్యాయని వివరించారు. మహిళా సంఘాలకు కోటి 13 లక్షల రూపాయల వడ్డీలేని రుణాలు, 57 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు అందించామని తెలిపారు. గౌరవెల్లి, గండి పల్లి ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేస్తున్నామని, హుస్నాబాద్ సస్యశ్యామలం, అర్బన్ ఫారెస్ట్ పార్క్, మహాసముద్రం గండి, సర్వాయి పాపన్న కోటలు, ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. హుస్నాబాద్ పట్టణంలో నీటి పన్ను, ఇంటి పన్ను, డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తామని, రింగ్ రోడ్డుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. 250 పడకల ఆసుపత్రి, కోహెడలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం జరుగుతోందని చెప్పారు. హుస్నాబాద్‌ను కరీంనగర్ జిల్లాలో కలుపుతామని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రిటైర్డ్ జడ్జి నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కౌన్సిలర్ అభ్యర్థుల ఎంపిక పార్టీ సర్వే ఆధారంగానే జరుగుతుందని, గెలుపు ఆధారంగా టికెట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు తీసుకెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

## మున్సిపల్ ఎన్నికల్లో 4 సీట్లు కేటాయించాలని

# గౌడ సంఘం జేఏసీ నాయకులు డిమాండ్




**పెద్దపల్లి, జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మున్సిపల్ ఎన్నికల్లో గౌడ సామాజిక వర్గానికి రాజకీయ ప్రాధాన్యత కల్పించే పార్టీకే మద్దతు ఇస్తామని పెద్దపల్లి నియోజకవర్గ గౌడ సంఘాల జేఏసీ నాయకులు స్పష్టం చేశారు.ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో జేఏసీ నాయకులు బొబ్బిలి రాజమౌళి గౌడ్, పడాల కొమరయ్య గౌడ్, బాలసాని వెంకటేష్ గౌడ్, పడాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ, పెద్దపల్లి మున్సిపాలిటీలో తమ వర్గానికి 10 వేలకు పైగా ఓటర్లు ఉన్నప్పటికీ, రాజకీయ పార్టీలు వారిని కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క గౌడ అభ్యర్థికి కూడా కౌన్సిలర్‌గా పోటీ చేసే అవకాశం ఇవ్వకపోవడం తీవ్ర వివక్ష అని పేర్కొన్నారు.36 వార్డులలో కనీసం 4 వార్డులను గౌడ వర్గానికి కేటాయించాలని కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ సహా అన్ని పార్టీలను వారు డిమాండ్ చేశారు. ఏ పార్టీ తమ వర్గానికి ప్రాధాన్యతనిచ్చి టికెట్లు కేటాయిస్తుందో, ఆ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సంఘం శ్రేణులన్నీ ఏకతాటిపై నిలిచి మద్దతు ఇస్తామని ప్రకటించారు.గతంలో బాలసాని సురేష్ గౌడ్ వంటి నాయకులను భారీ మెజారిటీతో గెలిపించిన చరిత్ర తమకు ఉందని గుర్తు చేస్తూ, రాజకీయ పార్టీలు గౌడ వర్గాన్ని చిన్నచూపు చూడకూడదని హెచ్చరించారు. డిమాండ్లను నిర్లక్ష్యం చేస్తే రాబోయే ఎన్నికల్లో గౌడల ఐక్యతను, తమ సత్తాను రాజకీయ పార్టీలకు చూపిస్తామని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో గుర్రం సదానందం గౌడ్, బండారి సునీల్ గౌడ్, బండారి సుమన్ గౌడ్, బండి నరేందర్ గౌడ్, అడ్డిగుంట శ్రీనివాస్ గౌడ్, సతీష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితులు పాల్గొన్నారు.

# పారాచూట్ నాయకులతో తస్మాత్ జాగ్రత్త



**ఆమనగల్లు, జనవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఆమనగల్లు పురపోరు వేడెక్కుతున్న వేళ రాజకీయ వాతావరణంలో 'పారాచూట్ నాయకులు' మరోసారి చర్చనీయాంశంగా మారారు. హైదరాబాద్‌లో స్థిరపడి, ఏళ్ల తరబడి స్థానిక ప్రజాజీవితానికి దూరంగా ఉన్న కొందరు మాజీ ప్రజాప్రతినిధులు ఇప్పుడు ఎన్నికల సమయం ఆసన్నమవడంతో హఠాత్తుగా రంగప్రవేశం చేస్తున్నారు. రిజర్వేషన్ అనుకూలంగా రావడమే రాజకీయ పునరాగమనానికి కారణమవడం గమనార్హం. గత దశాబ్ద కాలంగా ప్రజా సమస్యలపై కనీస స్పందన లేకుండా, గ్రామ గల్లీల్లో అడుగుపెట్టని వారు---ఇప్పుడేమో 'సేవ' పేరుతో ఓటు అడగడం కొత్త విషయం కాదు. ఎన్నికల ముందు మాత్రమే ఊరికి వచ్చి, ప్రచారం ముగిసిన వెంటనే మళ్లీ కనుమరుగయ్యే పార్ట్‌టైమ్ రాజకీయ ధోరణిని ప్రజలు ఎన్నోసార్లు చూశారు. ఆమనగల్లు ప్రజలు అమాయకులు కారు. ఎవరు తమ మధ్య నిలబడ్డారో, ఎవరు కష్టసుఖాల్లో భాగస్వాములయ్యారో వారికి బాగా తెలుసు. అభివృద్ధి వాగ్దానాలు వినిపించడం సులువు. కానీ ప్రజల నమ్మకాన్ని సంపాదించడం మాత్రం నిరంతర ప్రజాసంబంధంతోనే సాధ్యం. మాటల కంటే పనితీరునే ప్రజలు కొలుస్తారు. ఈ పురపోరు మరోసారి ఒక సత్యాన్ని స్పష్టంగా చెప్పబోతోంది---పారాచూట్ నాయకత్వానికి కాదు, ప్రజల్లో జీవిస్తూ ప్రజల కోసం పనిచేసే నాయకత్వానికే ప్రజాస్వామ్యంలో పట్టం. ప్రజల తీర్పు ఎప్పటిలాగే స్పష్టంగా, స్పృహతో వెలువడనుంది.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**గంగాధర, జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలను మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. మండల అధ్యక్షుడు మల్కాపురం రాజేశం మాట్లాడుతూ ఎన్టీఆర్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో ప్రభంజనాన్ని సృష్టించిందని, జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో త్వరలోనే తెలంగాణలో పార్టీకి పూర్వవైభవం రానుందని తెలిపారు. రాష్ట్రంలో టిడిపి కమిటీలను ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు వైద భూపతి, జిల్లా నాయకుడు కమలాపురం శ్రీపతిరావు, మండల ఉపాధ్యక్షుడు దొంతుల వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి జారతి నర్సయ్య, కోశాధికారి కవ్వంపల్లి అంజయ్య, మండల నాయకుడు పొన్నం తిరుపతి గౌడ్, గ్రామ శాఖ బలబత్తిలి పర్శరాములు, నాయకులు బోయిని రవి, ముదిగంటి బాలు, వేణు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి భవనం నిర్మాణ దశలోనే శిథిలం





**హుస్నాబాద్ ,జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి గ్రామంలో నిర్మాణ దశలోనే అంగన్వాడి కేంద్రం శిథిలమవుతున్న పరిస్థితి స్థానిక ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.పిల్లల భవిష్యత్తుపై ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యం చూపడం బాధాకరమని, అధికారుల నిర్లక్ష్యం, అప్పటి ప్రజాప్రతినిధుల మౌనం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందని బీజేపీ నాయకులు ఆరోపించారు.ఈ నేపథ్యంలో బీజేపీ బూత్ అధ్యక్షుడు దొంత కర్ణకర్ మాట్లాడుతూ, ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి అంగన్వాడి భవనాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.గ్రామస్థులు పిల్లల కోసం సురక్షితమైన అంగన్వాడి కేంద్రం త్వరగా అందుబాటులోకి రావాలని కోరుతున్నారు.

# గ్రామలలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు



**గంగాధర, జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని అచంపల్లి గ్రామంలో ఆదివారం ఆర్‌బిఐ సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత, సామాజిక భద్రత పథకాలపై అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా పీఎం ఎస్బివై, పీఎం జెజెబివై, ఎస్ఎస్‌వై, ఏపివై, పిపిఎఫ్, ఎన్‌పిఎస్ వంటి పథకాలతో పాటు పొదుపులు, లోన్లు, అన్‌క్లైమ్ డిపాజిట్లు, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. 18 నుంచి 70 సంవత్సరాల వయసులోపు బ్యాంక్ ఖాతాదారులు ఈ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గంగాధర మండల సబ్ ఇన్స్పెక్టర్ వంశీకృష్ణ, గ్రామ సర్పంచ్ ఆరే తేజశ్రీ రాజశేఖర్, ఉప సర్పంచ్ జక్కులు అనుష శ్రీనివాస్, వార్డ్ సభ్యులు ఆరే సాయికుమార్, బురుగు ఎల్లవ్వ ఆనందం, రుద్ర విజయకుమార్, గాలిపెల్లి నిర్మల మల్లేశం, కోలపురం రాకేష్, కోలపురం లక్ష్మణ్, ఆకుల మంజుల వెంకటయ్య, రామడుగు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు జెట్టిపల్లి అనిల్ కుమార్, ఒ రేణుక, ఈ ప్రవీణ్ కుమార్, సి ఏ, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామస్థులు ఈ అవగాహన కార్యక్రమాన్ని ఉపయోగకరంగా భావించారు.